Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 232 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్,బుధవారం17-09-2025 పేజీలు : 12 వెల : 2/-

# సాంప్రదాయ యుద్ధాలు ముగిశాయి..



**కొత్త రక్షణ కొనుగోలు మాన్యువల్ 2025కు ఆమోదం తెలిపిన మంత్రి రక్షణ రంగంలో ప్రైవేటు భాగస్వామ్యం పెంచాలని ఉద్ఘాటన సాంప్రదాయ యుద్ధ పద్ధతులకు కాలం చెల్లాయని, ఇకపై దేశం ఎదుర్కోబోయేది సమాచార, సైద్ధాంతిక, పర్యావరణ, జీవ సంబంధిత యుద్ధాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ సరికొత్త సవాళ్లను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలు సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం కోల్‌కతాలో జరిగిన కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2025లో ఆయన ప్రసంగించారు. ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు**

ప్రస్తుత కాలంలో యుద్ధాలు ఎప్పుడు, ఎలా మొదలవుతాయో ఊహించడం చాలా కష్టమని రాజ్‌నాథ్ అన్నారు. "యుద్ధం రెండు నెలలు జరగొచ్చు, ఏడాది లేదా ఐదేళ్లయినా కొనసాగవచ్చు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు మన సైనిక సామర్థ్యం సరిపడా ఉండేలా చూసుకోవాలి" అని ఆయన సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సంఘర్షణల నేపథ్యంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న సైన్యం యొక్క ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత అయిన 'సుదర్శన చక్ర' వ్యూహాన్ని నిర్మించేందుకు కమాండర్లు చొరవ తీసుకోవాలని రాజ్‌నాథ్ కోరారు. ఈ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు వాస్తవిక కార్యాచరణ ప్రణాళికను రూపొందించేందుకు ఇప్పటికే ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే ఐదేళ్లకు మధ్యకాలిక, పదేళ్లకు దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన 'జై' (జాయింట్‌నెస్, ఆత్మనిర్భరత, ఇన్నోవేషన్) మంత్రం ప్రాముఖ్యతను ఆయన పునరుద్ఘాటించారు. ఆత్మనిర్భరత అనేది కేవలం నినాదం కాదని, అది మన దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి అత్యంత కీలకమైన అవసరమని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్' విజయం మన బలం, వ్యూహం, స్వావలంబనకు నిదర్శనమని కొనియాడారు. రక్షణ రంగంలో భవిష్యత్ సాంకేతిక పరిజ్ఞానాల అభివృద్ధి కోసం ప్రైవేటు పరిశ్రమలు, విద్యాసంస్థలతో మరింత లోతైన భాగస్వామ్యం అవసరమని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా 'డిఫెన్స్ ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్ 2025'కు తాను ఆమోదం తెలిపినట్లు రాజ్‌నాథ్ వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియను సులభతరం చేసి, జాప్యాన్ని తగ్గించేందుకు 'డిఫెన్స్ అక్విజిషన్ ప్రొసీజర్ 2020'ను సవరిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది, అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్, డీఆర్‌డీఓ ఛైర్మన్ సమీర్ వి. కామత్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# త్వరలో కిషోర బాలికా సంఘాలు : మంత్రి సీతక్క

%మహిళా స్వయం సహాయక బృందాల తరహాలోనే కౌమార బాలిక సంఘాలను ఏర్పాటు చేస్తామని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ప్రకటించారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటు పై అధికారులకు మంత్రి సీతక్క దిశ నిర్దేషం చేశారు. కౌమార బాలిక సంఘాల ఏర్పాటుతో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని మంత్రి పేర్కొన్నారు. బేగంపేటలోని జ్యోతి రావు పూలే ప్రజా భవన్‌లో కౌమార బాలికల భద్రత, ఆరోగ్యం, పోషణ, సాధికారత అంశాలపై రాష్ట్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సెర్ప్, మహిళా-శిశు అభివృద్ధి శాఖ, యూనిసెఫ్ ఆధ్వర్యంలో డిఆర్‌డిఓలు, అదనపు డిఆర్‌డిఓలు, డిడబ్లుఓల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారి దీపమవుతారని అన్నారు. బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషక లోపం, వేధింపులు వంటి ఎన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు



ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. మహిళా స్వయం సహాయక సంఘాల తరహాలోనే కిశోర బాలిక సంఘాలను ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు. డిఆర్‌డిఓలు, డిడబ్లుఓలు ఈ సంఘాల ఏర్పాటులో భాగస్వాములు

మిగతా 2లో

# ఆపరేషన్ సిందూర్ దెబ్బకు మసూద్ అజహర్ కుటుంబం ముక్కలైంది: జైషే మహమ్మద్

- భారత్ దాడిలో అజహర్ కుటుంబం హతం..
- తొలిసారి అంగీకరించిన జైషే మహమ్మద్
- భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భారీ నష్టం



పాకిస్థాన్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న జైష్ ఏ మొహమ్మద్ ఉగ్రవాద సంస్థకు భారత్ చేతిలో గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయాన్ని ఆ సంస్థ తొలిసారిగా బహిరంగంగా అంగీకరించింది. భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో భాగంగా పాకిస్థాన్‌లోని బహావల్‌పూర్‌లో జరిపిన వైమానిక దాడిలో తమ అధినేత మసూద్ అజహర్

# ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్‌బరస్ట్.. ఇళ్లు, రోడ్లు ధ్వంసం.. ఆరుగురు మృతి

- ఉత్తరాఖండ్‌లో జల ప్రళయం.. డెహ్రాడూన్‌లో కొట్టుకుపోయిన ఇళ్లు, కార్లు!
- డెహ్రాడూన్ శివార్లలో భారీ మేఘవిస్ఫోటనం, కుండపోత వర్షం
- సహస్రధార ప్రాంతంలో కొట్టుకుపోయిన ఇళ్లు, దుకాణాలు, వాహనాలు
- ప్రఖ్యాత టపకేశ్వర్ మహాదేవ్ ఆలయంలోకి చేరిన వరద నీరు



2లో



# మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీగా విధులు

ట్రాన్స్ జెండర్ల ఉపాధి విషయంలో శ్రద్ధ కనబరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా ట్రాన్స్‌జెండర్లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైళ్లలో సెక్యూరిటీ గార్డులుగా నియమించింది. ఇందుకు సంబంధించి మంగళవారం 20 మంది ట్రాన్స్‌జెండర్లకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సచివాలయంలోని తన ఛాంబర్‌లో నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్స్‌కు ఆత్మగౌరవంగా బతికేందుకు అవకాశం కల్పిస్తోందన్నారు. ట్రాన్స్ జెండర్స్ సమాజంలో ఎవరికీ

మిగతా 2లో

# భక్తుల డబ్బు కళ్యాణ మండపాల నిర్మాణానికి కాదు: సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: దేవాలయాలకు భక్తులు సమర్పించే డబ్బులు కళ్యాణ మండపాల నిర్మాణానికి కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఆలయ నిధులను ప్రభుత్వ విధులుగా పరిగణించలేమంటూ మద్రాస్ హైకోర్టుకు చెందిన మధురై బెంచ్ ఇటీవల ఇచ్చిన తీర్పుపై స్టే విధించేందుకు నిరాకరించింది. తమిళనాడు లోని ఐదు దేవాలయాలకు చెందిన నిధులతో రాష్ట్రం లోని వివిధ ఆలయాల ప్రాంగణాల్లో కల్యాణ మండపాల నిర్మాణానికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పిటిషనర్లు మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను కొట్టివేసింది. దీన్ని సవాలు చేస్తూ తమిళనాడు సర్కారు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కల్యాణ మండపాల కోసం భక్తులు తమ డబ్బును ఆలయాలకు ఇవ్వరు.



# సర్కార్‌ను నడిపే సత్తా రేవంత్‌కు లేదు

హైదరాబాద్ : కాంగ్రెస్ ప్ర భుత్వానికి పాలనను నడిపించే సత్తా లేదని, అందుకే ప్రతిసారీ పాత ప్రభుత్వంపై నెపం నెట్టేస్తున్నదని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. తమ చేతగానితనా న్ని గతం చాటున దాచిపెడుతున్నారని మం డిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి హనీమూన్ పీరియడ్ అయిపోయిందని, అందరికీ వారిపై నమ్మకం పోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్‌ఎస్ భ ద్రాచలం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, ఇతర ముఖ్య నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ

మిగతా 2లో

# త్వరలో కిషోర బాలికా సంఘాలు : మంత్రి సీతక్క

కావాలని, ఇలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని ఆమె తెలిపారు. కిశోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు చెక్ పెట్టగల శక్తి కిశోర బాలిక సంఘాల్లో ఉందని,వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని మంత్రి సీతక్క అన్నారు. గ్రామాల వారీగా అధికారులు ఈ సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని ఆమె పిలుపు నిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 5.15 లక్షల మంది కౌమార దశ బాలికలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, అదనపు సీఈఓ కాత్యాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ జి. సృజన, యూనిసెఫ్ చైల్డ్ ప్రొటెక్షన్, కౌమార, యువజన అభివృద్ధి అధికారి ఎం. మురళీకృష్ణ, తరుణి సంస్థ చైర్‌పర్సన్ మమత రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.సమాజంలో మహిళల పాత్ర కీలకమైనదని రాష్ట్ర మంత్రులు డి. అనసూయ సీతక్క, కొండా సురేఖలు అన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగులు సమర్ధవంతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు అందించే దిశలో పని చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని మంత్రులు సూచించారు. మంగళవారం సచివాలయంలో జరిగిన తెలంగాణ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘం లోగో ఆవిష్కరణ, సర్వ సభ్య సమావేశంలో మంత్రులు సీతక్క, సురేఖ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సభ్యులుగా ఎన్నికైన మహిళ ఉద్యోగులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి డి. అనసూయ సీతక్క మాట్లాడుతూ, మహిళలకు ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ విధి నిర్వహణలో అద్భుతంగా ప్రభుత్వ ఉద్యోగంలో రాణిస్తున్నారని అన్నారు.మహిళకు ఉద్యోగం అంటేనే అదనపు బాధ్యత అని, ఒకవైపు కుటుంబ బాధ్యతలు, మరొకవైపు వృత్తి బాధ్యతలు రెండిటిని ఏకకాలంలో నెరవేర్చుతున్న మహిళా ఉద్యోగులను ప్రశంశించారు. కుటుంబ బాధ్యతలు, వృత్తి బాధ్యతల్లో మహిళలు నిత్యం ఒత్తిడిలకు గురువుతున్నారని, వారి ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కూడా చూసుకోవాలన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించేందుకు మహిళ ఉద్యోగులందరితో ఈనెల 22న రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు ఇచ్చే సూచనలు, సలహాల మేరకు ఒక నూతన మహిళా పాలసీని తేవడానికి పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు 67 లక్షల మంది మహిళలతో పని చేస్తున్నాయని వివిధ రంగాలలో మహిళా స్వయం సహాయక బృందాలు అద్భుతాలు సృష్టిస్తున్నాయని, ఇటీవలనే మహబూబ్ నగర్ జిల్లాలో పెట్రోల్ బంకుల నిర్వహణ ద్వారా కేవలం ఒక నెలలో 13 లక్షల రూపాయలు అర్జించారని తెలిపారు.

మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం, వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, పథకాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ ఉద్యోగుల కృషి కీలకమని మంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ సెక్రటేరియట్ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఈ సందర్భంగా మంత్రులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీమతి అనితా రామచంద్రన్, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్‌ను నడిపే సత్తా రేవంత్‌కు లేదు

సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి మోసమే పునాది అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి చేతిలో ప్రజలు మోసపోవడంలో వారి తప్పు లేదని, అబద్ధాల పునాదుల మీదనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత, కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇది ప్రజలకు తీరని ద్రోహం అని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడమే తమ నైజం అని రేవంత్ రెడ్డి గతంలోనే చాలాసార్లు స్పష్టంగా చెప్పారని, అయినప్పటికీ ప్రజలు ఆయన అబద్ధపు హామీలు నమ్మి ఓటు వేసి మోసపోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగానే పాతకాలపు కాంగ్రెస్ రోజులను తీసుకువచ్చిందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, ఒక్క హామీని కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ మోసాన్ని ప్రజలకు వివరించడంలో పార్టీగా విఫలమయ్యామంటూ కెటిఆర్ ఈ సందర్భంగా తమ పార్టీ వైఫల్యాన్ని కూడా ఒప్పుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచిని, అభివృద్ధిని చెప్పుకోలేకపోయామని అన్నారు. ఆ రోజే కాంగ్రెస్ పార్టీ దొంగ పార్టీ, మోసపు పార్టీ అని ప్రజలకు వివరిస్తే బాగుండేదని చెప్పారు. అయితే అనేక త్యాగాలు, ఉద్యమాలతో వచ్చిన తెలంగాణను అభివృద్ధి చేయాలన్న ఏకైక లక్ష్యంతో రాష్ట్రంపైనే దృష్టి పెట్టామని, రాజకీయాలపై దృష్టి పెట్టలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇప్పుడు చేస్తున్న తీరుగా అప్పుడు ప్రతిపక్షాలను అణచివేసి ఉంటే, కనీసం ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక కాంగ్రెస్ నాయకుడు కూడా మిగిలేవాడు కాదు అని పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికల నుంచి మొదలుకొని ప్రతి ఎన్నికను ఎదుర్కోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం వణికిపోతున్నదని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడుతూ, వారు ఎందుకు పిరికివాళ్లుగా మారిపోయారో చెప్పాలని అడిగారు. కాంగ్రెస్‌కు దమ్ముంటే పార్టీ ఫిరాయించిన ఎంఎల్ఎలు కాంగ్రెస్‌లో చేరారు.. ఉప ఎన్నికలకు పోదామని చెప్పాలని సవాల్ విసిరారు. ఎన్ని తమాషాలు చేసినా ఉప ఎన్నికలు తప్పవు అని%ొ%.ఫిరాయింపు ఎంఎల్ఎలకు ఓటమి ఖాయం అని పేర్కొన్నారు. ఫిరాయింపుల కారణంగా పార్టీలో కల్తీ పోయిందని, ఎవరు ఏంటో తెలిసిపోయిందని చెప్పారు. ఇప్పుడు పార్టీ మరింత బలంగా మారిందని తెలిపారు. పార్టీ మారిన ఎంఎల్ఎలు ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కనీసం ముఖ్యమంత్రి లేదా రాహుల్ గాంధీకి కూడా తమ పార్టీలో చేర్చుకున్న వారిని తమ ఎంఎల్ఎలు చెప్పుకునే దమ్ము లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ పార్టీ ఫిరాయింపులు వద్దంటే, రేవంత్ రెడ్డి పార్టీ ఫిరాయింపులు చేసి బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు.లక్కీ లాటరీలో మంత్రి అయిన పొంగులేటి పెద్దగా మాట్లాడుతున్నారుగత దీపావళికి బాంబులు పేలుతాయి అని మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి అన్నారని గుర్తు చేశారు. ఇప్పుడు మళ్లీ దీపావళి వచ్చిందని గుర్తు చేశారు. తంతే గారెలు బుట్టలో పడినట్టు, లక్కీ లాటరీలో పడ్డట్టు మంత్రి అయిన పొంగులేటి పెద్దగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.ఏడాది క్రితం పొంగులేటి ఇంటిపై జరిగిన దాడుల గురించి కేంద్రం గానీ, ఆయన గానీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బతికినంత కాలం ధైర్యంగా బతకాలి కానీ ఇంత నీచమైన కుమ్మక్కు రాజకీయాలు ఎందుకని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను, కాంగ్రెస్ పార్టీ పన్నిన కుట్రలను ఎదుర్కొంటున్నది తమ పార్టీయేనని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్,బిజెపి పార్టీ ఏకైక లక్ష్యం తెలంగాణ గొంతుకైన బిఆర్ఎస్‌ను లేకుండా చేయడమేనని ఆరోపించారు. కానీ, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో పార్టీ ఎల్లకాలం బలంగా ఇలాగే కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల తరపున కొట్లాడుతూనే ఉంటామని చెప్పారు. ఎన్టీఆర్ తర్వాత ఒక ప్రాంతీయ పార్టీని పెట్టి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక తెలుగు నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు.భద్రాద్రి నుంచి వచ్చారు కాబట్టి రాముని చరిత్రే మనకు ఆదర్శం అని, వనవాసం అనంతరం పుణ్యపురుషుడు రాముడు పట్టాభిషిక్తుడయ్యారని తెలిపారు. మళ్ళీ మనందరం కెసిఆర్ నాయకత్వంలో ప్రభుత్వంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బిఆర్ఎస్ స్వాగతించడాన్ని విమర్శిస్తున్న బిజెపి నేతలకు భారత రాజ్యాంగం, సుప్రీం కోర్టు మీద ఏమాత్రం గౌరవం లేదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. బిజెపిది నకిలీ జాతీయవాదమని, తమది మాత్రం ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయవాదమని స్పష్టం చేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడినీ సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి (జింగోయిజం) మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని వ్యాఖ్యానించారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బిజెపికి బిఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని అన్నారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో చిందిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యం అని విమర్శించారు. పహల్గాం బాధిత కుటుంబాలు తీవ్రంగా వ్యతిరేకించినా.. ఏ మాత్రం పట్టించుకోకుండా కోట్లాది భారతీయులను మోడీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కెటిఆర్ అన్నారు.కాంగ్రెస్ సర్కారు ఘోర తప్పిదం వల్ల ఎస్ఎల్‌బిసి టన్నెల్ కుప్పకూలి మరణించిన ఆరుగురి మృతదేహాలను బయటకు తీయలేక చేతులెత్తేశారని సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశిస్తూ కెటిఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. చివరికి హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి పార్థివదేహాలను మూడురోజులైనా గుర్తించలేరా..? అని ప్రశ్నించారు. ఇంతకన్నా అసమర్ధతత, చేతకానితనం, పరిపాలనా వైఫల్యం ఇంకోటి ఉంటదా..? అని అడిగారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత, మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా..?అని ప్రశ్నించారు. చిన్న పాటి వర్షానికే పొంగిపొర్లుతున్న నాలాలు, చివరికి ప్రజల ప్రాణాలు హరిస్తుంటే సిఎం మున్సిపల్ మంత్రిగా కూడా ఉండి ఏం చేస్తున్నట్టు..? అని నిలదీశారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల కష్టాలు తీర్చేందుకు ఏర్పాటు చేసిన డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్‌ను కూడా నిర్వీర్యం చేయడం వల్లే ఈ దుస్థితి తలెత్తిందని పేర్కొన్నారు. ఎస్ఎల్‌బిసి సొరంగంలో ఆరుగురిని సజీవ సమాధి చేసి ఇప్పటికే మహాపాపం మూటగట్టుకున్నారని అన్నారు. నాలాల్లో బలిచేసిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బిఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# ఉత్తరాఖండ్‌లో మళ్లీ క్లౌడ్‌బరస్ట్.. ఇళ్లు, రోడ్లు ధ్వంసం.. ఆరుగురు మృతి

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్‌బరస్ట్ సంభవించింది.డెహ్రాడూన్‌తోపాటు పరిసర ప్రాంతాల్లోనూ మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఆరుగురు మృత్యువాత పడ్డారు. పలువురు గల్లంతయ్యారు. వరదతోపాటు వచ్చిన బురద ఇతర శిథిలాల తాకిడికి అనేక ఇళ్లు, దుకాణాలు, రహదారుల పైకి భారీగా వరద చేరడంతో వాహనాలు నీటిలో కొట్టుకుపోయాయి. ఒక వంతెన కొట్టుకుపోయింది. డెహ్రాడూన్‌లో ప్రవాహ ఉధ్ధృతికి ఐదుగురు కొట్టుకుపోయారు. 584 మంది వరద నీటిలో చిక్కుకున్నారు. తమ్సా, టన్స్, సాంగ్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. తమ్సా నది గట్టుపైన తాపకేశ్వర ఆలయం ఉంది. తమ్సానదితోపాటు గంగా,యమున నదులు ప్రమాద స్థాయికి చేరువలో ఉన్నాయి. తమ్సానది వేగంగా ఉప్పొంగుతోంది. ఆలయాన్ని, ఆలయ ప్రవేశ ద్వారం వద్ద నున్న భారీ హనుమాన్ విగ్రహాన్ని వరదనీరు ముంచెత్తింది. హనుమాన్ విగ్రహం భుజాల వరకు వరద నీరు చేరింది.

నదీ జలాలు ఈ విధంగా ఉద్ధృతంగా పెరిగిపోతుండడం గత 30 ఏళ్లలో తాను చూడలేదని ఆలయ పూజారి బిపిన్ జోషి ఆందోళన చెందారు. నదీ ప్రవాహం ముంచెత్తే సమయంలో అదృష్టవశాత్తు ఆలయంలో కొద్ది మంది మాత్రమే భక్తులు ఉన్నారని , ఆలయంలో ఉన్న పూజార్లు సురక్షితంగా ఉన్నారని చెప్పారు. వరద బాధిత ప్రాంతాల్లోని 300 నుంచి 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు విపత్తు నిర్వహణ విభాగం కార్యదర్శి వినోద్ కుమార్ తెలియజేశారు. డెహ్రాడూన్ లోని పౌంధ ఏరియా లోని దేవభూమి ఇనిస్టిట్యూట్ ఆవరణలో నీరు నిలిచిపోవడంతో దాదాపు 200 మంది పిల్లలు చిక్కుకున్నారు. వారిని ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం రక్షించిందని డైరెక్టర్ జనరల్ ఇన్‌ఫర్మేషన్ బన్సీధర్ తివారీ పేర్కొన్నారు. రిషికేశ్‌లో చంద్రభాగానది ప్రవాహంలో చిక్కుకున్న ముగ్గురిని ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించారు. టెహ్రీలో నీరు నిల్చిపోవడంతో గీతాభవన్‌లో చిక్కుకున్న ప్రజలను తరువాత రక్షించారు. నైనిటాల్‌లో కొండచరియలు విరిగి అడ్డంగా పడిపోవడంతో రహదారి దిగ్బంధమైంది. మఝ్రా గ్రామం లోని నివాసాలపై కొండచరియలు పడిపోవడంతో ఇళ్లను విడిచిపెట్టి ఆ గ్రామ ప్రజలు రోడ్డెక్కారు. కొంతమంది గల్లంతయ్యారని చెబుతున్నారు. సాంగ్ నది ఉప్పొంగి పరిసరాలు జలమయమయ్యాయి. దీంతో మాల్‌దేవత బ్రిడ్జి ప్రమాదంలో పడింది. డెహ్రాడూన్ ఐటి పార్క్ ఏరియా లోని అనేక కార్యాలయాల్లో నీరు చేరింది.

వరద ప్రవాహంలో బోల్తా పడిన ట్రాక్టర్.. 10 మంది గల్లంతు

మంగళవారం డెహ్రాడూన్ లోని నదిని దాటడానికి ప్రయత్నించగా వరద ఉద్ధృతి పెరగడంతో ప్రమాదవశాత్తు నదిలో ట్రాక్టర్ బోల్తా పడింది. ట్రాక్టర్‌లో ఉన్న 10 మంది వరద నీటిలో గల్లంతయ్యారు. స్థానికులు వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయిందని అధికారులు తెలిపారు. నదిలో కొట్టుకుపోయిన వారంతా కూలీలని , ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్తుండగా, ఈ సంఘటన చోటు చేసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి. మరో ప్రాంతంలో స్వర్ణ నదికి సమీపంలో వరదల్లో చిక్కుకున్న ఓచిన్నారిని ఎస్డీర్‌ఎఫ్ బృందాలు కాపాడాయి. రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు డెహ్రాడూన్, ముస్సోరీ మాల్ లోని పలు ప్రాంతాలు నీట మునగడంతో ప్రజలు వరదలో చిక్కుకుపోయారు. ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యల్లో భాగంగా సహాయక బృందాలు దాదాపు 400 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాయి.

పరద ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పర్యటన

డెహ్రాడూన్ జిల్లాలో భారీ వర్షాలకు దెబ్బతిన్నమాల్‌దేవత, కేశర్వాలా ప్రాంతాలలో మంగళవారం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి పర్యటించారు. భారీ వర్షాల వల్ల అన్ని నదులు పొంగి పొర్లుతున్నాయని తెలిపారు. 25 నుండి 30 చోట్ల రోడ్లు తెగిపోయాయని, ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. పరిస్థితులను అదుపులోకి తీసుకురావడానికి రెస్క్యూ బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలతో విధ్వంసమైన ప్రాంతాల పరిస్థితిని ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రి అమిత్‌షాకు ముఖ్యమంత్రి ధామి తెలియజేశారని ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. రాష్ట్రంలోని వరద బాధిత ప్రజలను కేంద్రం ఆదుకుంటుందని వారు హామీ ఇచ్చినట్టు పేర్కొంది.

# మెట్రోలో ట్రాన్స్‌జెండర్లకు సెక్యూరిటీగా విధులు

తక్కువ కారని, సమాజంలో తలెత్తుకుని బ్రతికే వారని నిరూపించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇప్పటి వరకు ట్రాఫిక్ సిగ్నల్‌ల వద్ద భిక్షాటన చేసిన వారికి ట్రాఫిక్ నియంత్రణలో అవకాశాలు కల్పించగా, ఇప్పుడు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌లో 20 మందిని సెక్యూరిటీ గార్డులుగా నియమించడం చారిత్రాత్మక నిర్ణయంగా నిలిచిందన్నారు.సెక్యూరిటీ గార్డు నియామకాల కోసం దాదాపు 300- నుండి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేశామని తెలిపారు. ట్రాన్స్‌జెండర్ల భవిష్యత్తుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కష్టపడి పనిచేస్తే మీకే కాకుండా, ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా తలెత్తుకొని తిరిగే భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. మీరు ఈ సమాజానికి ఏమాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని మంత్రి ఉద్బోధించారు. మహిళా, శిశు సంక్షేమ, ఎస్‌సి అభివృద్ధి విభాగం సీనియర్ ఐఎఎస్ అధికారి అనితా రామచంద్రన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ట్రాన్స్‌జెండర్‌లను తక్కువ చేసి చూశారని, ఇప్పుడు అదే సమాజం అంగీకరించే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఒక చిన్న అడుగుతో గొప్ప మార్పు సాధ్యం అవుతుందని, మీరు నిజాయితీగా పనిచేస్తే గుర్తింపు మీకే వస్తుంది అని వారి నుద్దేశించి పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ఆసుపత్రుల్లో ప్రత్యేక కౌన్సెలింగ్ గదులు, మైత్రి క్లినిక్‌ల ద్వారా మానసిక సహాయం, గుర్తింపు కార్డులు, స్కిల్ డెవలప్‌మెంట్, బ్యాంకు లింకేజీ లేకుండా ఆర్థిక సహాయం వంటి అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ట్రాన్స్‌జెండర్ల సేవలకు ఆసక్తి చూపుతున్నాయని, ఈ నియామకాలు ప్రైవేట్, పబ్లిక్ రంగాలపై ప్రభావం చూపి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని అన్నారు. బాధితులు అన్న ముద్ర నుండి భాగస్వాములు అనే గౌరవప్రదమైన స్థాయికి ఈ నియామకాలు తీసుకెళ్తున్నాయన్నారు. ఇది ఉద్యోగం మాత్రమే కాదు ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, సమాజంలో నిలబెట్టే జీవితం వైపు తీసుకెళ్లే విప్లవాత్మక అడుగు అని ఒక ట్రాన్స్‌జెండర్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ, ఎస్ఐఎస్ ఇండియా లిమిటెడ్ నిర్వాహకులు గిరిజష్ పాండే, ట్రాన్స్‌జెండర్లకు యూనిఫామ్‌లను స్పాన్సర్ చేసిన దీర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఫౌండర్ ముకుంద మాల, మౌంట్ ఫాంట్ సోషల్ ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ వర్గీస్ తెక్కనాథ్, ట్రాన్స్ వెల్ఫేర్ ఫౌండర్ వాసవి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సిందూర్ దెబ్బకు మసూద్ అజహర్ కుటుంబం ముక్కలైంది: జైషే మహమ్మద్

కుటుంబ సభ్యులు మరణించినట్లు ధృవీకరించింది. ఈ మేరకు జైష్ అగ్ర కమాండర్లలో ఒకరైన మసూద్ ఇలియాస్ కశ్మీరీ మాట్లాడిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది.మే 7వ తేదీన బహావల్‌పూర్‌లోని జైష్ ప్రధాన కార్యాలయం 'జామియా మసీదు సుభాన్ అల్లా'పై భారత బలగాలు జరిపిన దాడిలో మసూద్ అజహర్ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని ఆ కమాండర్ పేర్కొన్నాడు. "మే 7న భారత బలగాలు మౌలానా మసూద్ అజార్ కుటుంబాన్ని ఛిద్రం చేశాయి" అని కశ్మీరీ ఆ వీడియోలో ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ దాడిలో అజహర్ సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, మేనకోడలు, ఇతర సమీప బంధువులు మొత్తం 10 మంది మరణించినట్లు సమాచారం. వారితో పాటు అజహర్ ప్రధాన అనుచరులైన నలుగురు సహాయకులు కూడా హతమయ్యారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది మృతికి కారణమైన ఉగ్రదాడికి ప్రతీకారంగానే భారత్ 'ఆపరేషన్ సిందూర్'ను చేపట్టింది. బహావల్‌పూర్‌తో పాటు మరో ఎనిమిది ఉగ్రవాద శిబిరాలను కూడా భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ దాడిలో మసీదులోని ఒక డోమ్ దెబ్బతిన్నట్లు, లోపల తీవ్ర నష్టం వాటిల్లినట్లు ఉపగ్రహ చిత్రాలు వెల్లడిస్తున్నాయి.అయితే, ఈ దాడి గురించి పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కానీ, అజహర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపినట్లు ప్రత్యక్ష సాక్షులు, అంతర్జాతీయ మీడియా సంస్థలు నివేదించాయి. ఆ కార్యక్రమానికి మసూద్ అజహర్ కూడా హాజరై కొద్ది నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం.మసూద్ అజహర్, 2016 పఠాన్‌కోట్, 2019 పుల్వామా దాడుల వెనుక ప్రధాన సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. తాజా నిఘా సమాచారం ప్రకారం, అజహర్ ప్రస్తుతం తన స్థావరమైన బహావల్‌పూర్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని గిల్గిత్-బల్టిస్థాన్ ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. అక్కడి స్కర్దు ప్రాంతంలో అతని కదలికలను గుర్తించారు. అజహర్ ఆఫ్ఘనిస్థాన్‌లో ఉండవచ్చని గతంలో పాక్ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ చేసిన వ్యాఖ్యలకు ఈ సమాచారం విరుద్ధంగా ఉంది.

## వచ్చే ఏడాదికి కేబుల్ కార్



గోల్కొండ నుంచి టూంబ్స్ వరకు సుమారుగా 1.5 కిలోమీటర్ల మేర రోప్ వే (స్కైవే కేబుల్‌కార్‌ను) వేయడానికి హెచ్‌ఎండిఏ ప్రణాళికలు రూపొందిస్తోంది. దీంతోపాటు హైదరాబాద్ పరిధిలో పాదాచారుల కోసం రెండుచోట్ల స్కైవాక్‌లను నిర్మించాలని హెచ్‌ఎండిఏ కసరత్తు చేస్తోంది. దీనికి సంబంధించి కన్సల్టెన్సీ కోసం హెచ్‌ఎండిఏ టెండర్‌లను పిలిచింది. గోల్కొండను చూడడానికి వచ్చే సందర్శకులు టూంబ్స్ వరకు సుమారుగా 1.5 కిలోమీటర్ల మేర వెళ్లాలంటే రహదారి చిన్నగా ఉండడం, వాహనాలతో ట్రాఫిక్ జాం కావడంతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఈ ఇబ్బందులను అధిగమించడానికి రోప్‌వే వేస్తే పర్యాటకులకు ఇబ్బందులు తలెత్తవని హెచ్‌ఎండిఏ భావిస్తోంది.

అందులో భాగంగా రోప్‌వే వేయడానికి సాధ్యాసాధ్యాలను హెచ్‌ఎండిఏ పరిశీలిస్తోంది. అయితే, రోప్‌వే కోసం ఎంపికయ్యే కన్సల్టెన్సీ గోల్కొండ టు టూంబ్స్‌ల మధ్య ఉన్న రక్షణశాఖ స్థలాలకు ఇబ్బంది కాకుండా వారితో సమన్వయం చేసుకునేలా వ్యవహారించడంతో పాటు దానికి అయ్యే ఖర్చు, తదితర అంశాల గురించి హెచ్‌ఎండిఏకు నివేదిక అందచేయనుంది. ఒకవేళ కన్సల్టెన్సీ అధ్యయనం తరువాత నివేదిక అందచేస్తే త్వరలోనే ఈ రోప్‌వే నిర్మాణం పట్టాలెక్కనుంది. 2026లో ఈ రోప్‌వే నిర్మాణం పూర్తయ్యే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది.కూకట్‌పల్లి జేఎన్‌టియూ నుంచి లూల్లూ మాల్, జేఎన్‌టియూ మెట్రో వరకుకూకట్‌పల్లి జేఎన్‌టియూ నుంచి లూల్లూ మాల్, జేఎన్‌టియూ మెట్రోవరకు స్కైవాక్‌ను నిర్మించాలని హెచ్‌ఎండిఏ భావిస్తోంది. అందులో భాగంగా దీనికి సంబంధించి సర్వే నిర్వహిస్తోంది. ఉప్పల్ జంక్షన్‌లో నిర్మించిన స్కైవాక్ మాదిరిగానే ఇక్కడ నిర్మాణం జరపాలని హెచ్‌ఎండిఏ భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే ఈ నిర్మాణానికి సంబంధించి కావాల్సిన స్థల సేకరణ గురించి స్థానిక రెవెన్యూ అధికారులతో చర్చించినట్టుగా తెలిసింది.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మెట్రో స్టేషన్ వరకుసికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్ మెట్రో స్టేషన్ వరకు మరో స్కైవాక్‌ను నిర్మించాలని హెచ్‌ఎండిఏ కసరత్తు చేస్తోంది. దీనికోసం ఇప్పటికే కన్సల్టెన్సీను సైతం ఎంపిక చేసినట్టుగా తెలిసింది. రైల్వేస్టేషన్ నుంచి బయటకు వచ్చిన ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, ప్రయాణికులతో రోడ్లు ట్రాఫిక్ జాంలు కాకుండా హెచ్‌ఎండిఏ అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మెట్రో ఎక్కాల్సిన ప్రయాణికులు, మెట్రో స్టేషన్‌కు వెళ్లేలా, బస్టాప్‌లకు వెళ్లే ప్రయాణికులు బస్టాండ్‌లకు వెళ్లేలా ఈ స్కైవాక్ నిర్మాణం చేపట్టనున్నట్టు హెచ్‌ఎండిఏ అధికారులు తెలిపారు.

## న్యూయార్క్‌టైమ్స్‌పై ట్రంప్ 15 బిలియన్ డాలర్ల దావా



%న్యూయార్క్ : గత కొన్ని దశాబ్దాలుగా న్యూయార్క్ టైమ్స్ పత్రిక తనపై అసత్య ప్రచారాలని వ్యాప్తి చేస్తోందని ఆరోపిస్తూ ఆ పత్రికపై 15 బిలియన్ డాలర్ల'(రూ.1.32 లక్షల కోట్ల')కు అమెరికా అధ్యక్షుడు సోమవారం దావా వేశారు. ఈ పత్రికతోపాటు ఆ పత్రిక జర్నలిస్టులు నలుగురిపై ఫ్లోరిడా లోని యుఎస్ డిస్ట్రిక్టు కోర్టులో దావా దాఖలైంది. తనపై అనేక కథనాలు వ్యతిరేకంగా ప్రచురించారని, దాంతోపాటు ఒక పుస్తకాన్ని కూడా ఆ పత్రిక జర్నలిస్టులు ఇద్దరు రచించి 2024 ఎన్నికల వరకు ప్రచురించారని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్ పరువుకు నష్టం కలిగేలా దురుద్దేశ్యపూర్వకంగా ఇవన్నీ ప్రచురించారని దావాలో పేర్కొన్నారు.అయితే దీనిపై న్యూయార్క్ టైమ్స్ ఇంతవరకు స్పందించలేదు. ఆ పత్రిక రాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్ పార్టీకి వర్చువల్ మౌత్‌పీస్‌గా మారిందని , అధ్యక్షపోటీలో నా ప్రత్యర్థి కమలా హారిస్‌కు మద్దతుగా నిలిచిందని ట్రంప్ ఆరోపించారు. ట్రంప్‌కు వ్యతిరేకంగా న్యూయార్క్‌టైమ్ కథనాలు ప్రచురిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలు ఉన్నాయంటూ ఆ పత్రిక ప్రచురించిన కథనం సంచలనం రేపింది. ఈ కథనాల నేపథ్యంలో ట్రంప్ ఆ పత్రికపై దావా వేశారు. ఇతర మీడియా సంస్థలపై కూడా ట్రంప్ దావా వేశారు. వాల్‌స్ట్రీట్ జర్నల్ , మీడియా మొగల్‌పై 10 బిలియన్ డాలర్లకు దావా వేశారు. రూపర్ట్ మర్డోక్ అనే ఆస్ట్రేలియన్‌అమెరికన్ వ్యాపారవేత్తకు చెందిన మీడియా మొగల్‌లో అత్యధిక సంపన్నుడు జెఫ్రీ ఎపిస్టీన్‌తో ట్రంప్‌నకు సంబంధాలు ఉన్నాయన్న కథనం జులైలో వెలువడింది.

## రామ్‌గోపాల్‌వర్మపై మరో కేసు నమోదు

%వివాదాస్పద దర్శకుడు రామ్‌గోపాల్ వర్మపై రిటైర్డ్ ఐపిఎస్ అంజనా సిన్హా హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశారు. తన అనుమతి లేకుండా తన ఐడెంటిటీని తప్పుగా ఉపయోగించారని ఆమె రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దహనం అనే వెబ్‌సిరీస్‌లో తన అనుమతి లేకుండా తన ప్రొఫెషనల్ ఐడెంటిటీని వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించారని అంజనా ఫిర్యాదులో పేర్కొన్నారు. 'దహనం' వెబ్‌సిరిస్‌కు నిర్మాత రామ్‌గోపాల్‌వర్మ, దర్శకుడు అగస్త్య మంజు. 2022లో చిత్రీకరించిన దహనం వెబ్‌సిరీస్‌పై ఫిర్యాదు వచ్చింది. కథ రాయల సీమ బ్యాక్‌డ్రాప్‌లో జరుగుతుంది. అప్పట్లో అంజనా సిన్హా అక్కడ వివిధ హోదాల్లో పనిచేశారు. ఆమె వృత్తిపరమైన ఐడెంటిటీని దహనం వెబ్ సిరీస్‌లో ఉపయోగించారు. ఈ విషయం ఆలస్యంగా తెలుసుకున్న అంజనా సిన్హా ప్రస్తుతం ఫిర్యాదు చేశారు. 1990 బ్యాచ్‌కు చెందిన అంజన తెలుగు రాష్ట్రాల్లో ఎడిజిపి హోదా వరకూ ఉన్నారు. రాయలసీమలో ఎస్పీగా,డిఐజిగా పనిచేశారు.'ఓ స్నేహితుడి ద్వారా నాకు ఈ విషయం కాస్త ఆలస్యంగా తెలిసింది

## బీరోల్ , కోట్ పల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించండి

### ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి అక్బర్..




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా కోట్ పల్లి బిరో ల్ గ్రామంకుసమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని వికారాబాద్ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేశారు.తదనంతరం జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ కొంపల్లి లోని ఎస్ సి హాస్టల్ ,పాలిటెక్నిక్ కాలేజ్ మదన్ పల్లి బీరెల్లి గ్రామాల విద్యార్థులు విద్యను అభ్యసించడానికి జిల్లా కేంద్రంలోని పాఠశాలలు కళాశాలలకు వస్తారు కొద్దికాలం క్రితం రోడ్డు సరిగా లేవని నేపంతో బిరెల్లి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని తొలగించడం జరిగింది. దీంతో ఆయా గ్రామాల నుంచి పాఠశాలలు కళాశాలలకు చదువుకోవడానికి వికారాబాద్ పట్టణ కేంద్రానికి వచ్చే విద్యార్థులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజు ఆటో చార్జీలు కట్టలేక చదువుకు దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది , అదేవిధంగా కోటపల్లి నుండి వికారాబాద్ వచ్చే బస్సు పొద్దున 10:30 అవుతుంది దీంతో వారు తరగతులకు దూరం అవుతున్న పరిస్థితి నెలకొంది కాబట్టి విద్యార్థులకు ఇబ్బందులు గురి కాకుండా సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని ఎస్ ఫ్ ఐ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తేజ నాయకులు అరుణ్ , రాకేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా వ్యక్తి మృతి





సత్యమేవ జయతే/హత్నూర : అనుమానస్పదంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హత్నూర మండలం చీక్ మద్దూర్ గ్రామంలో తగిన మైకంలో దబ్బ చెరువు లో పడి కమ్మరి కృష్ణ అనే వ్యక్తి అనుమానస్పద మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు, మృతునికి ఇద్దరు భార్యలు లక్ష్మి %ు విజయ లక్ష్మి నలుగురు పిల్లలు ఇద్దరు కూతుళ్లు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి మరణం పై సదరు వ్యక్తుల మీద కుటుంబీకుల అనుమానం వ్యక్తం చేస్తూ హత్నూర పోలీస్ స్టేషన్లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి వైద్య సిబంది పరిశీలించిన అనంతరం పోలీసులు శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సర్వాపూర్ ప్రభుత్వ ఆస్పత్రి కి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ప్రధానం చేసిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.పరిగి పట్టణంలోని ఎస్.వి గార్డెన్ లో పరిగి మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరిగి ఎమ్మెల్యే %ు డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు హాజరై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఉపాధ్యాయులను సన్మానించి,అవార్డులను ప్రదానం చేశారు...

# హత్నూర పోలీసు స్టేషన్ ను తనిఖీ










## హత్నూర పోలీసుల పనితీరు భేష్

### జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్



సత్యమేవ జయతే/హత్నూర:వార్షిక తనిఖీలలో భాగంగా మంగళవారం హత్నూర పోలీస్ స్టేషన్ ను సందర్శించి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ తనిఖీ చేశారు. ముందుగా హత్నూర పోలీసు గౌరవ వందనం స్వీకరించి, డిఎస్పి కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.. అనంతరం స్టేషన్ ఆవరణ పరిశుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేసి, వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్టేషన్ రికార్డు లను తనిఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని సూచిస్తూ, స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు, విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన విలేజ్ పై పూర్తి అవగాహన ఉండాలని, గ్రామ పెద్దలతో యువతతో సత్సంబంధాలను కలిగి ఉండాలని సూచించారు. స్టేషన్ పరిధిలో గల కేడి, సస్పెక్ట్, రౌడీ లను తరుచూ చెక్ చేస్తూ ఆన్లైన్లో నమోదు చేయాలని , అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రలను చెక్ చేయాలని అన్నారు. ఆస్తి సంబంధిత నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్స్ గా గుర్తించి, నిఘా కట్టుదిట్టం చేయాలని, నేరాల అదుపుకోసం, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ఏర్పాటు కృషి చేయాలని సూచించడం జరిగిందని అన్నారు.స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 -5 పెండింగ్ లేకుండా చూడాలని, పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ -100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సిసిటిఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి అన్ని రకాల సాఫ్ట్వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నన్ను కలవొచ్చని అన్నారు. పోలీస్ స్టేషన్, రికార్డుల మెయింటెనెన్స్ బాగుందని ఎస్.హెచ్.ఓ శ్రీధర్ రెడ్డి మరియు సిబ్బందిని ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

జిల్లా ఎస్పీ వెంట పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నయీముద్దీన్, సిసి విజయ్ పవార్, హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి లు ఉన్నారు.

## డీపీఓ, డి ఎల్ పీ ఓ లపై పంచాయతీరాజ్ కమీషనర్ కు పిర్యాదు

సత్యమేవ జయతే జహీరాబాద్ సెప్టెంబర్ 16 డీపీఓ, డి ఎల్ పీ ఓ లపై పంచాయతీరాజ్ కమీషనర్ కు పిర్యాదు చేసిన తుంకుంట గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కె మోహన్ పంచాయతీలో పట్టుకొమ్మలు అని అందరు అనుకొంటారు. కానీ అవేవి ఈ అధికారులకు పట్టనట్లు వ్య వహరిస్తున్న తీరు పట్ల జిల్లా పంచాయతీ అధికారి మరియు జహీరాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారుల పైన రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ కు పిర్యాదు చేయడం జరిగింది.ఇటీవల అనేక పత్రికలలో వారిపైన వచ్చిన కథనాలను జోడిస్తూ పిర్యాదు చేయడం జరిగింది. అంతేకాక జహీరాబాద్ నియోజకవర్గం శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు వారి పైన జిల్లా కలెక్టర్ కు వారిపై పిర్యాదు చేయడం జరిగింది.. అంతేకాక రాష్ట్ర ఎస్సి ఎస్టీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తమ్ వారిపై చర్యలు తీసుకోవాలని మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జహీరాబాద్ నియోజకవర్గం లో ఉన్నటువంటి దళిత సంఘాల నాయకులు సైతం ఈ అధికారుల తీరు మార్చుకోవాలని ప్రజావాణి లో పిర్యాదు చేయడం జరిగింది. ఇటీవల సస్పెండ్ అయినా ఒక బిసి కుల పంచాయతీ కార్యదర్శి కి తిరిగి కొన్ని రోజులకే పోస్టింగ్ ఇచ్చి దళిత జాతికి చెందిన పంచాయతీ కార్యదర్శి లు సస్పెండ్ అయి సంవత్సరమ్ గడిచిన నేటికీ వారికీ పోస్టింగ్ ఇవ్వడం లేదంటే ఈ అధికారులు ఎంత వివక్ష చూపిస్తున్నారో అందరికి అర్థం



అవుతుంది.ఏ కారణం చేత అయినా సస్పెండ్ అయితే ఆరు నెలలకే తిరిగి పోస్టింగ్ ఇవ్వాలి అనే ఆదేశాల ఉన్నప్పటికీ ఈ అధికారులు పాటించకపోవడము అందరికి విస్మయానికి గురిచేస్తుంది.అంతేకాక దళిత పంచాయతీ కార్యదర్శులపైన ఎవరైనా పిర్యాదు చేస్తే ఈ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి అని రిపోర్ట్ లు పంపుతున్నారు. అదే బీసి, ఇతర పంచాయతీ కార్యదర్శులపైన పిర్యాదు చేస్తే మాత్రం పట్టింపు చేయకుండా ఉంటున్నారు అని కమీషనర్ పిర్యాదు లో పేర్కొనడం జరిగిందని తెలిపారు.ఇటీవల తుంకుంట గ్రామంలో జరిగిన ఒక ఫారెస్ట్ భూమి పంచాయతీ లో కూడా డివిజనల్ పంచాయతీ అధికారి అయినా అమృత దళితులపైన తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం జరిగింది అని పిటిషనర్ లేఖ లో పేర్కొనడం జరిగింది. దళితులకు రావాల్సిన భూమిని రాకుండా తప్పుడు రిపోర్ట్ లు ఇచ్చిన డి ఎల్ పీ ఓ మరియు డి పి ఓ పైన చర్యలు చేసుకొని మా తుంకుంట దళితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతనాని తెల్పడము జరిగింది.అంతేకాక జిల్లాలో దళితులపైన జరుగుతున్న వివక్షత పైన రాష్ట్ర ఎస్సి ఎస్టీ కమిషన్ కు కూడా పిర్యాదు చేస్తానాని దళితుల అభ్యున్నతి కొరకు పాటుపడుతనాని తెల్పడం జరిగింది.జహీరాబాద్ నియోజకవర్గం లో డివిజనల్ పంచాయతీ కార్యాలయం లేక సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారానీ తెలిపారు. వెంటనే డివిజనల్ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసి, గ్రామాలలో నెలకొన్న సమస్యలపైన దృష్టి పెట్టి ప్రజలకు అందుబాటులో అధికారులు ఉండేటట్లు చేయాలనీ పంచాయతీ రాజ్ కమీషనర్ కు తెల్పడం జరిగిందనీ తెలిపారు. ఇప్పటికైనా ఈ అధికారుల తీరు మారకుంటే ముఖ్యమంత్రి కి పిర్యాదు చేస్తానని తెల్పడం జరిగింది.

## వామ్మో.. పులి ఒచ్చిందీ..!?

- నాగులపల్లిలో అడవి జంతువు పాదముద్రలు
- భయాందోళనకు గురవుతున్న పరిసర ప్రాంతాల ప్రజలు
- జంతువు ఎటు వెళ్లిందో గుర్తించని అటవీశాఖ అధికారులు..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. తాండూరు,: వామ్మో.. పులి ఒచ్చినట్లే ఉంది.. అని తాండూరు నియోజకవర్గం పెద్దేముల్ మండలం నాగులపల్లి గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. మంగళవారం గ్రామ పరిసర ప్రాంతాల్లో అడవి జంతువు సంచరించినట్లు పాద ముద్రలను గుర్తించారు. ఈ సంఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు విషయాన్ని తాండూరు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న ఎఫ్ఆర్ఓ శ్రీదేవి సరస్వతి, ఎఫ్ఎస్ఓ స్వప్న, ఎఫ్బీఓ నాగసాయి నాగులపల్లి గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులు తెలిపిన ప్రదేశంలో అడవి జంతువు పాదముద్రలను గుర్తించారు. చివరకు చిరుతపులి పాదాలు అని నిర్ధారణకు వచ్చారు. నాగులపల్లి అటవి ప్రాంతం నుంచి పులి తాండూరు మండలం జినుగుర్తి అడవి మార్గంలోకి వెళ్లి ఉండవచ్చని ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. మరోవైపు అటవి జంతువు సంచరిస్తున్న వార్తతో నాగులపల్లితో పాటు ఎర్రగడ్డ తాండా, సిద్దన్నమడుగు తాండా, రుద్రారం, తట్టేపల్లి గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు.

## కేటీఆర్ & హరీష్ రావు బి ఆర్ ఎస్ పార్టీకి కృష్ణార్జునులు: వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్..





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..
మంగళవారం హైదరాబాద్ లో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ మరియు మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే హరీష్ రావుగారిని మర్యాదపూర్వకంగ కలిసి, వికారాబాద్ జిల్లాకు సంబంధించిన పలు రాజకీయ విషయాలను సుధీర్ఘంగా చర్చించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్
ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యే మాట్లాడు తూ కే టీ ఆర్ మరియు హరీష్ రావు పార్టీకి కృష్ణార్జునుల వంటి వారని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బి ఆర్ ఎస్ పార్టీని ఏమి చేయలేరని తెలిపారు...

## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా మహిళల ఆరోగ్య పరిరక్షణ కొరకు104 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితాదేవి ..



.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తేదీ 17.9.2025 నాడు నిర్వహిస్తున్నామని ఈ క్యాంపు ప్రారంభోత్సవానికి గౌరవ స్పీకర్ మరియు జిల్లాలోని ప్రజా ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఈ క్యాంపులలో చిన్నపిల్లలకు, యుక్త వయసు బాలికలకు, అన్ని వయసు మహిళలకు వారి యొక్క ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన పరీక్షలు నిర్వహించి స్పెషలిస్ట్ వైద్యుల చేత చికిత్స చేయబడుతుంది. కావున జిల్లాలోని మహిళలందరూ కూడా వారి యొక్క ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న క్యాంపులలో స్క్రీనింగ్ చేయించుకొని తగు చికిత్స పొందాల్సిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వికారాబాద్ లో నిర్వహించే మెగా వైద్య శిబిరంతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రతి రోజూ 8 హెల్త్ క్యాంపులు 12 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ క్యాంపులో రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేసేమని యువకులు, ఆరోగ్యవంతులు ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.

## పులుమద్ధి మరియు లింగం పల్లి గ్రామాలను ఉత్తర ప్రదేశ్ పంచాయతీరాజ్ ప్రజా ప్రతి నిధుల బృందం. పరిశీలన,



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. : చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య నవాబుపేట్ మండలం లింగంపల్లి గ్రామంలో నిర్వహించిన ఉపాధి హామీ సభ్యుల సమావేశంలో పాల్గొన్నారు. ఉపాధి హామీ పథకం కింద అత్యధిక పనులు కల్పించిన గ్రామంగా లింగంపల్లి ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రజాప్రతినిధులు గ్రామాన్ని సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య వారికి శాలువా వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అంతకు ముందు ఆ బృందం వికారాబాద్ మండలం పులుమద్ది గ్రామంలో పర్యటించి గ్రామంలో పల్లె ప్రకృతి వనం, పంచాయతీ ని పరిశీలించి వివరాలు స్థానిక అధికారులకు అడిగి తెలుసుకున్నారు...

## జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో కలిసిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సిద్దిపేట్ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ





సత్యమేవ జయతే న్యూస్ నర్సాపూర్అనంతరం మాట్లాడుతూ మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహరచనపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో మంచి విజయాలు సాధించాలని, మెదక్ జిల్లా పరిషత్ గెలవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.జిల్లాలో ఇటీవల కురిసిన బారీ వర్షాల కారణంగా దెబ్బతిన రోడ్ల మరమ్మతులకు, కొత్త విద్యుత్ స్తంభాలకు మరియు విద్య,వైద్యం రంగాలపై జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కరారు.మెదక్ జిల్లా రాజన్న జోన్లో ఉండడం వలన జిల్లా లోని విద్యార్థులు నిరుద్యోగులు ప్రభుత్వం చేపట్టే నియమకాలలో ఉద్యోగులు పదోన్నతులలో తీవ్రంగా నష్టపోతున్నారని వివరించగా. జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు మెదక్ జిల్లాను చార్మినార్ జోన్లో కలపడానికి సానుకూలంగా స్పందించారు.

పార్టీ పథకాలను గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి చేరేలా చర్యలు,గ్రామ %-% పట్టణ స్థాయి కార్యకర్తలకు శిక్షణ,బూత్ కమిటీల పునర్వ్యవస్థీకరణ,వంటి అంశాలపై చర్చించారు. జిల్లాలో పార్టీ ఐక్యతను పెంపొందించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## తెలంగాణ స్వాతంత్ర దినోత్సవ సందేశం

సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : తెలంగాణ ప్రజలకు, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ వాసులకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కే సాయన్న ముదిరాజ్. 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో పోలీస్ యాక్షన్ ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం అయిందని వారు గుర్తుచేశారు.
అయితే 79 ఏళ్ల స్వాతంత్రం తర్వాత కూడా పేదరికం, నిరుద్యోగం, రైతుల సమస్యలు, ఆత్మహత్యలు వంటి సమస్యలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశుపోషణ, చేతివృత్తులు నిర్వీర్యం కావడం, గ్రామీణ ప్రాంతాలు వెనుకబడిపోవడం, పట్టణీకరణ అధికమై పేద ప్రజలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.
ప్రభుత్వాలు ప్రకటించే ఉచితాలు నిజమైన పేదలకు చేరకపోవడం, లంచగొండితనం, అవినీతి, గుండాయిజం పెరిగిపోవడం దేశానికి ప్రమాదకరమని హెచ్చరించారు. ఈ పరిస్థితి కొనసాగితే నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్‌ల మాదిరిగా విప్లవం సంభవించే అవకాశముందని వారు అభిప్రాయపడ్డారు.
రాజులు, నిజాం, బ్రిటిష్, ఆంధ్ర పెత్తందారుల పాలనలతో



తెలంగాణ ఎప్పటికీ దోపిడీకే గురైందని, ఇప్పుడు సమాన హక్కుల కోసం బహుజన రాజ్యం రావాలని సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణ పేదలంతా కలసి సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయం సాధించేందుకు ఐక్యంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.
హృదయపూర్వక స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, అందరికీ న్యాయం అందే సమాజం కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## కీర్తిశేషులు అందెల సుమలత యాదవ్ వార్షికోత్సవం

సత్యమేవ జయతే – హైదరాబాద్
హైదరాబాద్ : కీర్తిశేషులు అందెల సుమలత యాదవ్ గారి సంవత్సరికం కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమలత యాదవ్ గారు ఆత్మీయతతో, ఆప్యాయతతో అందరితో కలిసిమెలిసి మెలిగిన వ్యక్తిత్వం కలిగినవారని, ఆమె జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మాతోనే ఉంటాయని పేర్కొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, ప్రియ మిత్రుడు యువజన నాయకుడు అందెల కుమార్ యాదవ్ గారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, రాష్ట్ర బీసీ సంఘాల నాయకులు రామకృష్ణ గౌడ్, దౌల్తాబాద్ బీసీ నాయకులు కృష్ణ యాదవ్, అందేలా సత్యనారాయణ యాదవ్, పాశం రాజు యాదవ్, గోపి నగర్ బీసీ సంఘాల అధ్యక్షులు హరికృష్ణ చారి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు పాములేటి యాదవ్, సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం యువజన అధ్యక్షులు పెరుగు గణేష్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్, అందెల



కిరణ్ యాదవ్, అందేలా కిషోర్ యాదవ్, పులి సాయి యాదవ్, కొడకంచి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
అందేలా వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సుమలత యాదవ్ గారికి నివాళులర్పించారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడం మా బాధ్యత : ఎమ్మెల్యే శ్రీ యెన్నం

సత్యమేవ జయతే – మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ : ప్రభుత్వ విద్యాసంస్థలులో మౌలిక సదుపాయాలు కల్పించడం మా బాధ్యత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు పేర్కొన్నారు.
మహబూబ్ నగర్ నగరం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, 18 లక్షల రూపాయల ముడా నిధులతో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో నూతనంగా నిర్మించనున్న శౌచాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే గారు శంకుస్థాపన. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థ ను బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని ఆరోపించారు . ప్రభుత్వ విద్యాసంస్థలులో కనీస సౌకర్యాలు కల్పించే ప్రయత్నం కూడా వారు చేయలేదని మండిపడ్డారు.
గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుకోవాలని, వాటిని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు.
మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో గత విద్యా సంవత్సరం పయనీర్ కార్యక్రమం ద్వారా ఎప్సెట్ లో 200 మంది విద్యార్థులు శిక్షణ తీసుకొనగా, 114 మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులను సాధించి ఉచితంగా ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ లలో సీట్లు



సాధించారని ఆయన గుర్తు చేశారు. నూతన బాలికల జూనియర్ కళాశాల భవనాన్ని నిర్మించేందుకు వచ్చే బడ్జెట్ లో కేటాయింపులు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం సుధాకర్ రెడ్డి, శాంతన్న యాదవ్, అక్బర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కౌసర్ జహాన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళిత రణభేరి కరపత్రాల ఆవిష్కరణ

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : సెప్టెంబర్ 16న బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "దళిత రణభేరి" కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 24న విజయవాడ గాంధీ నగర్ ధర్నా చౌక్‌లో ఉదయం 10 గంటలకు జరగనున్న భారీ దళిత రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాప్తాడు నియోజకవర్గ ఇంచార్జ్ తోపుదుర్తి అంకె కుళ్లాయప్ప పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో రెండు వర్గాల ఆధిపత్య పార్టీలే అధికారం చేపట్టి దళిత%-%బహుజనుల ఓట్లతో గెలిచి తిరిగి అదే వర్గాలపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు ఘోరంగా జరుగుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వంలోనూ, ప్రస్తుత ప్రభుత్వంలోనూ అనేక దాడులు, అత్యాచారాలు జరిగినా కేంద్ర%-%రాష్ట్ర ప్రభుత్వాలకు కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని పేర్కొన్నారు. ఈ దుస్థితిని నిలువరించేందుకే దళిత రణభేరి నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ కె. పోతలయ్య, టూ అసెంబ్లీ ఇంచార్జ్ ఓబులేసు, అసెంబ్లీ అధ్యక్షురాలు కె. రత్నమ్మ,



ఉపాధ్యక్షురాలు బి. శ్రీలేఖ, ప్రధాన కార్యదర్శి డి. షేక్షావలి, ట్రెజరర్ డి. రఫీ, సీనియర్ నాయకురాలు రాఘవేంద్రమ్మ, రాప్తాడు మండల నాయకులు ఏపీ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే మట్టా దంపతులు

### - ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇన్స్పైర్ ఇగ్నైట్ ప్రోగ్రాం







సత్యమేవ జయతే - సత్తుపల్లి సత్తుపల్లి : సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇన్స్పైర్ ఇగ్నైట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా, ఏ అవసరం వచ్చిన,మా కుటుంబం ఎప్పుడు అండగా ఉంటుందని చిన్నతనం నుండే మంచి అలవాట్లు, పద్ధతి మనము ఉండవలసిన జాగ్రత్తలు వంటి కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టటం పిల్లల్లోని మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమం వలన పిల్లలు నైపుణ్యం, ప్రేరణ వంటి శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరిగిందని సందడిగా ఆనందాలకు నిలయంగా తల్లిదండ్రుల మాటలు వినాలని అమ్మ చెప్పే మాటలు పిల్లల భవిష్యత్తుకి బంగారు బాటని తండ్రి చెప్పే బాధ్యత భావితరాలకు ఆదర్శమని వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఈ మోటివేషన్ ప్రోగ్రాం ద్వారా పిల్లల్లోని ఐక్యతను తల్లిదండ్రులపై ప్రేమను పెంచే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఇటువంటి గొప్ప కార్యక్రమాల ద్వారా పిల్లల్లోని ప్రేరణ, శిక్షణ కార్యక్రమాలు మార్పులు తీసుకొస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయం మార్కెట్ చైర్మన్ భాగం నీరజాదేవి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, భాగం ప్రభాకర్ రావు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ పాఠశాలల యజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయదుర్గంలో నూతన పాస్ పోర్టు సేవా కేంద్రం ప్రారంభం

### నగరానికి మరో పాస్ పోర్టు కేంద్రం అవసరం: ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు




శేరిలింగంపల్లి: హైటెక్స్ సిటీ ఐటి కారిడార్ పరిధిలోని రాయదుర్గంలో నుతనంగా పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. గతంలో షేక్ పేటలో ఉన్న కేంద్రాన్ని రాయదుర్గంకు మార్చి, అత్యాధునిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకువచ్చారు. నూతన పాస్ పోర్టు సేవా కేంద్రాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖమంత్రి డి.శ్రీధర్ బాబు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం దాదాపు 1కోటి మంది నూతనంగా పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకుంటున్నారని, అందులో తెలంగాణ వాటా 11లక్షల వరకు ఉంటుందన్నారు. తెలంగాణలో ఉంటున్న ప్రజలు ఇతర దేశాల్లో విద్య, వ్యాపారం, టూరిజం కోసం ఎక్కువగా పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేస్తున్నారని, దేశ వ్యాప్తంగా చూస్తే తెలంగాణలోనే ఎక్కువగా పాస్ పోర్టు దరఖాస్తులు ఉంటున్నాయన్నారు. ముఖ్యంగా నగర ప్రజలకు మూడు పాస్ పోర్టు సేవా సెంటర్లు సరిపోవడం లేదన్నారు. నగరం రోజురోజుకు విస్తరిస్తుందని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మరో సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో పాస్ పోర్టు కోసం నెలల తరబడి నిరీక్షించవలసి వచ్చేదని, కానీ నేడు ఆ సరిస్థితి లేదన్నారు. పాస్ పోర్టు వెరిఫికేషన్ ప్రక్రియను కేవలం 3రోజుల్లోనే పూర్తిచేస్తున్న తెలంగాణ పోలీసులు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనంగా నిలుస్తున్నారని తెలిపారు. నూతన పాస్ పోర్టుల జారీలో పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ-పాస్ పోర్టులు సైతం నేడు చలామణిలోకి వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని పాస్ పోర్టు సేవా కేంద్రాలను ఆధునాతన సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ముందుకు వచ్చిందని, అందులో భాగంగా నగరంలో ఉన్న పాస్ పోర్టు సేవా కేంద్రాలను టిసిఎస్ భాగస్వామ్యంతో ఆధునీకరించినట్లు తెలిపారు. చీఫ్ పాస్ పోర్టు అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటి కారిడార్ పరిధిలో ఏర్పాటు చేసిన రాయదుర్గం పాస్ పోర్టు సేవా కేంద్రం అన్ని హంగులతో అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. గతంలో రోజుకు 700 అప్లికేషన్ల సౌకర్యం ఉన్న కేంద్రాన్ని రాయదుర్గం సెంటర్లో 1వెయ్యికి పెంచామన్నారు. ఈ పాస్ పోర్టులతో ఫ్రాడ్ ను అడ్డుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వరరెడ్డి, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, రీజనల్ పాస్ పోర్టు అధికారి స్నేహజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే ప్రధానం : ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

### - మన మహబూబ్ నగర్ బిడ్డలు మన మహబూబ్ నగర్ లోనే చదువుకోవాలనే ఎన్నో విద్యాసంస్థలు తెస్తున్నాం

### - మన మహబూబ్ నగర్ పిల్లలకోసం అగ్రికల్చర్, ఫార్మసీ, ఎంబిఎ కళాశాలలు తెస్తాం

### - ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది

### - పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు కొన్ని త్యాగాలకు సిద్ధం కావాలి

### - పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచే ప్రయత్నం చేద్దాం




సత్యమేవ జయతే - మహబూబ్ నగర్మహబూబ్ నగర్ : రాజకీయాల కంటే విద్యార్థుల భవిష్యత్తే తనకు ప్రధానం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ఫస్ట్ - వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శతశాతం కార్యక్రమానికి ఎంపికైన ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఎమ్మెల్యే గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు . నాలుగు ఐదు సంవత్సరాలు మీ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. మీ సొంత పనుల్లో పడి పిల్లలను పట్టించుకోకపోతే పిల్లలు తప్పు దారి పట్టే అవకాశం ఉంటుందని ఆయన తల్లిదండ్రులను హెచ్చరించారు. కాటికి చేరే వరకు మనం గర్వంగా జీవించేలా మన పిల్లలను మనం తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. మీ పిల్లల భవిష్యత్తు కోసం ప్రతి రోజూ పిల్లలు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత దయచేసి టివిలు, సెల్ ఫోన్ లను కట్టి పెట్టాలని ఆయన సూచించారు. మీరు చేసే చిన్న త్యాగమే మీ పిల్లలను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందన్నారు. తల్లిదండ్రుల కృషి లేనిదే ఎవరూ ఉన్నత శిఖరాలకు చేరుకోలేరన్నారు. అందుకు ఉదాహరణ బ్యాట్మెంటన్ క్రీడాకారిణి పివి సింధు అని, ఆమె బ్యాట్మెంటన్ లో ప్రపంచ స్థాయిలో రాణించిందంటే వారి తల్లిదండ్రులు చేసిన త్యాగం, కృషి తెరవెనుక ఎంతో ఉందన్నారు.

మన పిల్లలు మన మహబూబ్ నగర్ లోనే చదువుకోవాలనే ఉద్దేశం తో గత 20 నెలలోనే మన మహబూబ్ నగర్ లోని పాలమూరు యూనివర్సిటీ లో కొత్తగా ఇంజనీరింగ్, లా కళాశాల తెచ్చామని, అంతే కాకుండా ఐఐఐటి కళాశాలను సైతం మహబూబ్ నగర్ కు తీసుకురావడంలో సఫలీకృతం కావడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో ఫార్మసీ, అగ్రికల్చర్, ఎంబిఎ లాంటి ఎన్నో ప్రతిష్టాత్మకమైన విద్యాసంస్థలను మన పిల్లల భవిష్యత్తు కోసం తెస్తామన్నారు. మన నియోజకవర్గానికి చెందిన పిల్లలు వందమందికి తక్కువ కాకుండా ఐఐఐటి కళాశాలలో ప్రవేశాలు పొందాలనే లక్ష్యం తో ఉపాధ్యాయులు పని చేయాలని ఆయన సూచించారు . హైదరాబాద్ పిల్లల కన్నా, మన మహబూబ్ నగర్ పిల్లలు దేనిలోను తీసిపోరన్నారు. మన మహబూబ్ నగర్ బిడ్డ అనన్య రెడ్డి సివిల్ సర్వీసెస్ లో దేశంలోనే మూడవ ర్యాంకును సాధించిందని ఆయన గుర్తు చేశారు. మీ పిల్లలు కూడా అలాంటి లక్ష్యాలను చేరుకుంటే చూడాలని తనకు ఉందన్నారు. డబ్బులు ఖర్చుచేసి మీ పిల్లలను ప్రైవేటు విద్యాసంస్థలలో చదివించవద్దు అని ఆయన హితవుపలికారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సైతం విద్యార్థులకు కావల్సిన అన్ని రకాల వసతులు సౌకర్యాలు కల్పించామని, నాణ్యమైన విద్యను అక్కడ అందిస్తుమన్నారు. మీ పిల్లలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిస్తే వారికి మంచి భవిష్యత్తు ఇచ్చే బాధ్యత మేము తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివిన విద్యార్థులు 114 మందికి ఇంజనీరింగ్, అగ్రికల్చర్, మరియు ఫార్మసీ లలో సీట్లు ఉచితంగా పొందారని ఆయన గుర్తు చేశారు. తాను రాజకీయాలకోసం ఈ కార్యక్రమం చేయడం లేదని స్పష్టం చేశారు.

అనంతరం వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ గారు మాట్లాడుతూ తెలంగాణ లోని 119 నియోజకవర్గాల్లో కాని, దేశంలోని ఏ నియోజకవర్గం లో గాని ఇలాంటి సామాజిక స్పృహ కలిగిన నాయకుడు కనిపించలేదని ఆయన చెప్పారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ తన కుటుంబ సభ్యులు అన్నట్లుగా వారి బాగోగులు చూసే ఇలాంటి ఎమ్మెల్యే మన మహబూబ్ నగర్ కు లభించడం అదృష్టం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సిఎంఓ బాలు యాదవ్, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, రామకృష్ణ మఠం నిర్వాహకులు రాజమల్లేష్, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్

### - ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై నర్సింగ్ విద్యార్థులకు అవగాహన సదస్సు

### - డీఎస్పీ రఘు చందర్,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్

### - విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేసిన ఎస్పీ అశోక్ కుమార్




సత్యమేవ జయతే - జగిత్యాల జగిత్యాల : జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ఐ ఎం ఏ హాల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.
విద్యార్థులు ర్యాగింగ్ వంటి అనైతిక చర్యలకు పాల్పడకూడదని, అలా జరిగితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. విద్యార్థులు స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, ఒకరికి ఒకరు సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. సీనియర్లు జూనియర్లకు ప్రోత్సాహం, మార్గనిర్దేశం చేయాలని కానీ భయపెట్టరాదని సూచించారు. ర్యాగింగ్ చేయడం ఒక పెద్ద నేరమని, అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎంతోమంది విద్యార్థులు తమ చదువు, భవిష్యత్తు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు జగిత్యాల జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు.ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్‌లో పాల్గొన్న విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు తప్పవని విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ అనే దుష్ప్రవర్తనకు చెక్ పెట్టి స్నేహపూర్వక వాతావరణంలో చదువు కొనసాగించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే ఎలాంటి భయం లేకుండా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. అదేవిధంగా కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ లు ఏర్పాటు చేయాలని అధ్యాపకులకు సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ విద్యార్థులను ప్రశ్నలు అడిగి ర్యాగింగ్ వల్ల కలిగే పరిణామాలపై అవగాహనను పరీక్షించారు. సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, నర్సింగ్ కళాశాల సూపరింటెండెంట్ రాజ్ గోపాల్,అధ్యాపకులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జీఎస్టీ రేట్ల సవరణపై డిప్యూటీ సీఎం భట్టి





సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : జీఎస్టీ రేట్ల సవరణ వల్ల రాష్ట్రానికి ప్రతి సంవత్సరం సుమారు ₹5,000 కోట్ల ఆదాయం నష్టం కలిగే అవకాశం ఉన్నప్పటికీ, పేద, మధ్యతరగతి, రైతాంగ కుటుంబాల మేలు కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.జీఎస్టీ కౌన్సిల్ సభ్యునిగా ప్రజల తరఫున కీలక పాత్ర పోషించానని ఆయన పేర్కొన్నారు. సవరించిన రేట్లతో కోట్లాది మందికి ఉపశమనం లభిస్తుందని, వ్యవసాయ పరికరాలు, ఆహార ఉత్పత్తులు, సిమెంట్ ధరలు తగ్గడం వల్ల సాధారణ కుటుంబాలు, నిర్మాణ రంగం, పట్టణాభివృద్ధి లాభపడతాయని వివరించారు.
తగ్గిన ధరలను వినియోగదారులకు చేరేలా దుకాణాల వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని వ్యాపారులకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్రం ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ఆ ఫలాలు ప్రజలకు చేరాలంటే వ్యాపారులు భాగస్వాములుగా మారాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వ ద్వారాలు ఎప్పుడూ తెరిచి ఉంటాయని భరోసా ఇచ్చారు.

# పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం..!

ఆరు నుండి ఎనిమిది వారాల వయసుగల నారును పొలములో నాతవలెను. ఆగష్టు, సెప్టెంబరు మాసము బీడీ పొగాకు, సెప్టెంబరు, అక్టోబరు మాసములు నాటు పొగాకు నాట్లు వేయుటకు అనువైనవి. బీడీ పొగాకు మొక్కలకు 75ఐ75 సెం.మీ దూరము, నాటు పొగాకుకు 70ఐ70 సెం.మీ దూరము ఇవ్వవలెను.అరోగ్యవంతమైన నారు మొక్కలు పొగాకు పంట అధిక దిగుబడికి, నాణ్యతకు ప్రధమ సోపానము. కేంద్ర పొగాకు పరిశోధనా సంస్థ గత 6 దశాబ్దాలుగా ఆరోగ్యవంతమైన నారు మడులను పెంచడానికి, నాణ్యత గల పొగాకును పండించడానికి కృషి చేస్తూ, మేలైన యాజమాన్య పద్ధతులను కనుగొని, వ్యవసాయంలో ఖర్చుతగ్గించడానికి అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించింది.

ప్రధాన పొలంలో మొక్కల స్థానాన్ని నిలువుగా, అడ్డంగా నడిపి గుర్తిస్తారు. పరస్పరం ఖండించుకునే బిందువుల వద్ద నారు మొక్కలు జాగ్రత్తగా నాటుతారు. నాటి సమయంలో తగినంత తేమ ఉండేట్లు చూస్తే వారు మొక్కలు స్థిరపడతాయి. వానలు లేకపోతే నాటి స్థలాలకు నారు మొక్కలు నాటే ముందు కుండతో నీరు పోస్తారు.

**ఎరువుల యాజమాన్యం:**

ఒక హెక్టారు బీడీ పొగాకుకు 110 కిలోల నత్రజని, 70 కిలోల పాస్పరసు 50 కిలోల పొటాష్ నిచ్చు ఎరువులను, నాటు పొగాకుకు 40 కిలోల నత్రజని, 50 కిలోల పాస్పరము, 50 కిలోల భాస్వరాన్నిచ్చే రసాయనక ఎరువులు వాడాలి. నత్రజని ఎరువును రెండు సమభాగాలుగా చేసి నాటడానికి ముందు, నాటిన 25-30 రోజుల లోపల వేసుకోవాలి. భాస్వరము, పొటాష్ ఎరువులను ఒక మోతాదులో వేయాలి. పొటాష్ ఎరువును సల్ఫేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాలి. ఎరువులను మొక్కలను నాటుటకు ఒక వారము రోజులు ముందుగా మొక్కలు నాటు దాళ్ళలో, నాగటి చాళ్ళు తీసి వేయాలి.

సేద్యం మూడు పళ్ళ గొర్రుతో గాని, గుంటకతో గాని చేయవలెను. నేలలో వున్న తేమను బట్టి పైరు పెరుగుదలను బట్టి చేనులో వున్న కలుపును బట్టి ఎడసేద్యము చేసుకొనవలెను.మొగ్గ ప్రారంభమయ్యే దశలో బీడి పొగాకులో 14 నుండి 16 ఆకులు, నాటు పొగాకులో 16 నుండి 18 ఆకులు వుంచి కొమ్మ త్రుంచవలెన్. కొమ్మ తుంచిన నాలుగైదు రోజులలో పిలకలు వచ్చుట ఆరంభమగును. అందువలన ప్రతి ఐదు, ఆరు రోజులకు ఒకసారి చేతితోగాని లేక రసాయనిక మందులతో గాని పిలకలను తీసివేయవలెను.

పెండిమిథాలిన్ 1.5% లేదా డెకెనాల్ 7% లేదా రాయల్టన్ 4% లేదా నీమ్ ఆయిల్ ఎమల్షన్ 35% వాడి పిలకలు రాకుండా నివారించుకోవచ్చును. నత్రజని అమ్మోనియం ఫాస్పేట్ రూపములోను భాస్వరమును, సింగిల్ సూపర్ ఫాస్పేట్, డై అమ్మోనియం ఫాస్ఫేటు రూపములోను మరియు పొటాషియంను సల్ఫేటు ఆఫ్ పొటాష్ రూపములో వేయాలి. నికోటియానా టబాకమ్ వంగడాలను దేశీ రకాలు అంటారు. వాటికి పొడవైన మొక్కలు, పొడవైన, వెడల్పైన ఆకులు. సాధారణంగా పింక్ పువ్వులు ఉంటాయి.టబాకమ్లో ప్రత్యేక వంగడాలు సిగరెట్, బీడి, హుక్కా నమలటం, నశ్యం పొగాకుకు దొరుకుతాయి. పొగాకు కింద వున్న మొత్తం విస్తీర్ణంలో 25% ఎఫ్.సి.వి.కింద 31% బీడి, 26% నమిలేది, హుక్కా 7.5% నాటు, 10.5% చుట్ట, చెర్రూట్లు లంక, ఐ పొగాకులు సాగు చేయబడుతున్నాయి. పొగాకు పంటలో ఎరువుల యాజమాన్యం.!

**సాగుచేసే వంగడాలు:**

ఆంధ్రప్రదేశ్లో ప్రధానంగా సిగరెట్ పొగాకు, నాటు పొగాకు, బర్లీ పొగాకు, బీడి పొగాకు సాగు చేస్తారు.

**సిగరెట్ రకాలు:**ముఖ్యమైన సాగుచేసే వంగడాలు: ఎఫ్.సి.వి. పొగాకు, కేంద్రపొగాకు పరిశోధన సంస్థ (సి.టి.ఆర్.ఐ) స్పెషల్, కనకప్రభ, ధనబాయి, డెలెస్ట్, వర్జీనియాగోల్డ్, వైట్ గోల్డ్, 16/103 నాటు పొగాకు రకాలు: తోక ఆకు యన్ -1, కత్ర విత్తనం యన్-2, నీటివిత్తనం, కందుకూరు పెద్ద, సురకత్తి, జవలన్, ఏనుగుదేవి, సంఘుమెడ విత్తనం, గొర్రెగొమ్ము, డి.జి. -3, యన్.జి-3, డి.ఆర్ 1. బర్లీ పొగాకు రకాలు: అతి సామాన్యంగా పెంచే వంగడాలు: 1. బర్జీ-21, 2. కెప్తై-8 3. కెప్తై-16,4, హెచ్.డి.బి.ఆర్.జి.

తలలు నరకటం, పిలకలు తీసివేయటం: (ట్రాపింగ్, డిసక్కరింగ్)

తల నరకడం (టాపింగ్) చర్యలో పుష్పగుచ్చం బయటకు వచ్చే ముందుగాని, వచ్చిన తరువాత గానీ కొనమొగ్గను తీసివేయడం జరుగుతుంది. తలనరికిన తర్వాత గ్రీవపు మొగ్గలు క్రియాశీలమై పిలక అనే ప్రకాండాలను ఉత్పత్తి చేస్తాయి. పిలకలు తీసివేయటాన్ని “డీ సక్కరింగ్” అంటారు. తల నరకటం పిలకలు తీసివేయటం. లక్ష్యం, మొక్క పోషకాలను పుష్పాలకు విత్తనాలకు పోకుండా ఆకులకు మళ్ళించటమే. ఫలితంగా ఆకు పరిమాణం పెరుగుతుంది. పొగాకు దిగుబడి, నాణ్యత పెరుగుతాయి.

మొదటి పువ్వు తెరుచుకున్నప్పుడు మామూలు టాపింగ్ క్రింద తక్కువ టాపింగ్తో పోలిస్తే అదే సమయంలో చేస్తారు. కానీ అదే సమయంలో మరో



2 ఆకులు ఎక్కువ తీస్తారు. టాపింగ్ లేనిదానితో పోలిస్తే గరిష్ట క్యూరింగ్ చేసిన ఆకు దిగుబడి లభిస్తుంది. అయితే తేలిక నేలల్లో పెంచిన ఎఫ్.సి.వి.పొగాకును మాత్రమే టాపింగ్ చేస్తారు. కానీ ఇదే పొగాకు భారీ నేలల్లో లేదా ఎరువు వేసిన నేలల్లో టాపింగ్ చేయరు. పిలకలు పట్టుకోవడానికి వీలుగా ఉండే పరిమాణం చేరుతుండగా సాధారణంగా 2,3 సార్లు పిలకలను చేతితో తీసిస్తారు. పిలకలు తొలగించిన వెంటనే ఆకు, కాండం కలిసి చోట ఒక చుక్క కొబ్బరి నూనె వేసి పిలకలను అదుపులో ఉండవచ్చు. ఈ నూనె గ్రీవపు మొగ్గల అభివృద్ధిని నిరోధిస్తుంది. అయితే ఆకులపై పడినచో ఆకు నాణ్యత దెబ్బతింటుంది. అందువలన సి.టి./ఆర్. ఐ వాళ్ళు 'సక్కరవుట్ 3.5% మొక్కకు 10 మిల్లీలీటర్లు చొప్పున పైనుండి 5-6 ఆకుల మొదళ్ళలో వేయుట ద్వారా లేక వేప నూనె ఎమల్షన్ రసాయనం వాడుట ద్వారా పిలకలను నిరోధించవచ్చును.

పంట బాగా పెరిగితే టాపింగ్ ఆలస్యంగా చేయడం మంచిది. ఉత్తరం వైపు తేలిక నేలల్లో సాగుచేసి పొగాకులో బడ్ టాపింగ్ 24 ఆకులు ఉంచి, తరువాత దక్షిణ వైపు తేలిక నేలలు, సాంప్రదాయ నల్లనేలల్లో లేత ఆకుపచ్చ రకాలను మొదటి పుష్పం విచ్చుకునే దశలో, నీటి ఆధారిత / వర్షాధార నాటు పొగాకులో 14-16. ఆకులు ఉంచి, లంక పొగాకులో 12-14 ఆకులు ఉంచి మిగిలినవి తీసేస్తారు. బర్లీ పొగాకులో గోదావరి జిల్లా, గుంటూరు, తెలంగాణాలో వరుసగా 21-24 ఆకుల స్థాయి వద్ద, 14-16 ఆకుల స్థాయివద్ద, 24-26 ఆకుల వద్ద చేస్తారు.

# యంత్రాలతో చెరకు కోత ఎంతో మేలు..!



యంత్రాలతో చెరకు నరికించటానికి అనువుగా నాట్లు వేయడం చాలా ముఖ్యం. గతంలోలాగా చెరకు నరికే కూలీలు లభ్యం కావటం లేదు. రైతుకు ఏడాది పాటు చెరకు పెంచడం ఇబ్బందిగా ఉండటం లేదు కానీ, పండించిన చెరకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించటం కష్టంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లో టన్నుకు రూ. 600 లు చెల్లించినా కూలీలు లభించని సందర్భాలు నెలకొన్నాయి. చివరికి పండించిన చెరకును తగలబెట్టి నరికించి, ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారు. కూలీల కొరత చెరకు పెంచటానికి అదనపు ఖర్చుకు రైతు వెనకాడటం లేదు కాని, నరి కించి ఫ్యాక్టరీకి తరలించడానికి అనేక అవస్థలు పడాల్సివస్తుంది. దీంతో చెర కుసాగు పట్ల విముఖత కలుగుతోంది. కొందరు రైతులు చెరకు సాగుకు స్వస్తి పలుకుతున్నారు. అందుకు కారణం చెరకు నరికి, ఫ్యాక్టరీలకు తరలించే కూలీలు లభ్యం కాకపోవటమే. ఫలితంగా చెరుకుసాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గి, చెరకు ఉత్పత్తి తగ్గిపోతుంది. క్రషింగ్కు అవసరమైన చెరకు లభ్యంకాక నిర్ణీత వ్యవధి వరకు ఫ్యాక్టరీలు కూడా క్రషింగ్ చేయడంలేదు. కొన్ని ఫ్యాక్ట రీలు పూర్తిగా మూతపడుతున్నాయి.

చెరకు సాగువల్ల లాభపడేది రైతు ఒక్కడే కాదు. క్రషింగ్ జరిపిన ఫ్యాక్టరీ, ప్రభుత్వాలు కూడా లాభపడతాయి. అలాంటి చెరకు విస్తీర్ణం రోజు రోజుకు తగ్గటం వల్ల, ఫ్యాక్టరీలకు, ప్రభుత్వా లకూ నష్టమే. రైతు చెరకును వదిలేసి మరో పంట పండించుకోగలడు. ఫ్యాక్టరీ చెరుకు లేకుంటే మూత పడడం తప్ప మరో పంటను క్రషింగ్ చేసే అవకాశం ఉండదు. అలాగే చెరకు ద్వారా లభించే ఆదాయం మరే పంటతో ప్రభుత్వానికి సమకూరదు. ఇన్ని విధాలా నష్టపరుస్తున్న చెరకు నరికే కూలీలకు ప్రత్యామ్నాయం చెరకు నరికే యంత్రాలే. వాటిని ప్రోత్సహించటం చాలా అవసరం. యంత్రాలతో అనేక లాభాలు: యంత్రాలతో చెరకు నరికించడం వల్ల రైతుకు ఎన్నో లాభాలున్నాయి. మనుషులతో చెరుకు నరికించడం ఆలస్యంగా జరిగే ప్రక్రియ. 40 టన్నుల చెరకును మనుషులతో నరికించాలంటే 50 నుంచి 60 మంది అవసరమవు తారు. అంతమందిని ఒకేసారి సమకూర్చటం సాధ్యం కాదు. రైతులు 10 నుంచి 15 మంది కూలీలను సమకూర్చుకొని చెరకు నరికించి లారీలతో ఫ్యాక్ట రీకి తరలిస్తున్నారు. ఒకరిద్దరు నరికిన చెరుకును బండ్లతో ఫ్యాక్టరీకి తరలిం చినా, ఎక్కువమందితో నరికించి లారీలతో ఫ్యాక్టరీలకు తరలించినా, నరికిం చిన చెరకు కనీసం రెండు రోజుల తర్వాత గాని ఫ్యాక్టరీకి చేరదు. ఈ రెండు రోజులు చెరకు ఆరిపోవటం వల్ల బరువు తగ్గి, రసనాణ్యత క్షీణించి, పంచ దారి దిగుబడి శాతం తగ్గుతుంది. ఇలాంటి తరుగుదల రైతుకు, ఫ్యాక్టరీకి కూడా నష్టమే.యంత్రాలతో చెరుకు నరికించటం వల్ల ఈ తరుగుదలేవీ ఉండవు. నరి కించిన చెరకు రెండు లేదా మూడు గంటల వ్యవధిలో ఫ్యాక్టరీకి చేరుతుంది. ఎకరంలోని చెరకు నరకటానికి సుమారుగా మూడు గంటలు పడుతుంది. ఒక చిన్నపాటి యంత్రం ఒక రోజులో 10 నుంచి 15 ఎకరాల్లోని చెరుకును నరికించి, ఫ్యాక్టరీకి తరలించే వీలుంది. యంత్రాలకు అనుబంధంగా ట్రాలీలుం టాయి. అవి నరికిన చెరకు ముక్కలను అందుబాటులో ఉన్న లారీలకు చేర్చు తాయి. రైతుకు శ్రమ తగ్గుతుంది. పని త్వరగా పూర్తవుతుంది. చెరుకు దవ్వ, పండిన, ఎండిన చెరుకు కూడా ఫ్యాక్టరీకి తరలిపోయి కొద్దో గొప్పో అదనపు తూకం రావటానికి వీలుంది. యంత్రాలతో చెరకు నరికించటం వల్ల మరో లాభం కూడా రైతు కుంది. కూలీలతో చెరకు నరికించిన తర్వాత ప్రతి ఎకరంలోను 4 నుంచి 5 టన్నుల వరకు ఎండాకు పొలంలో మిగిలిపోతుంది. దాన్ని కాల్చి వేయటం మినహా రైతుకు మరో దారిలేదు. యంత్రాలతో నరికించిన పుడు ఎండాకు రెండంగుళాలు ముక్కలుగా నరకబడుతుంది.

# పెరటికోళ్ల పెంపకం..!



పెరట్లో సాధారణంగా నాటు కోళ్లను పెంచుకుంటారు. నాటుకోళ్లలో ఉత్పాదక శక్తి తక్కువ. పుంజులు 2.5-3.5కి, పెట్టలు 1.5 -1.8 కి. వరకు బరువు పెరుగుతాయి. సాలిన పెట్టలు 40-50 గుడ్లను మాత్రమే పెడతాయి. వీటిలో పొదిగే లక్షణం ఎక్కువ. కొక్కెర, మాశుచి వ్యాధులు సోకినప్పుడు 40-60 శాతం దాకా చనిపోతాయి. ఇంటి పరిసరాల్లోని, వంటింట్లోని ఆహార పదార్థాల్ని తిని పెరుగుతాయి గనుక వీటి మాంసం, గుడ్లలో ఎలాంటి పురుగు మందుల అవశేషాలు ఉండవు. అందుకే వీటికి డిమాండ్ పెరుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని నాటుకోళ్లను సంకరపరిచి పెరట్లో లాభసాటిగా పెంచుకునే కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.

రాజశ్రీ:- పశువైద్య కళాశాల తిరుపతి, రాజేంద్రనగర్ లో లభిస్తాయి. 160 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 180 గుడ్లు పెడతాయి. గుడ్లు బరువు 53 గ్రా.

వనరాజు,గ్రామప్రియ, కృషిబ్రో:- ఈ మూడు రకాలు కోళ్లు హైదరాబాద్ లోని కోళ్ల ప్రాజెక్టులో లభిస్తాయి. వనరాజు కోళ్లు 130-150 రోజుల నుంచి గుడ్లు పెట్టడం మొదలెట్టి సాలిన 140-150 గుడ్లు పెడతాయి. గుడ్లు 55-63 గ్రా బరువుంటుంది. గ్రామప్రియ కోళ్లు 150 రోజుల వయసు నుంచి మొదలెట్టి సాలిన 160-180 గుడ్లు పెడతాయి. కృషిబ్రో రకం పెరట్లో పెంచటానికి అనువైన బ్రాయిలర్ కోడి రకం.గిరిరాజు, స్వర్ణధార:- ఈ రెండు రకాల కోళ్లు కె. వి. ఎ., ఎఫ్. ఎస్. ఓ, బెంగళూర్ వారి వద్ద లభిస్తాయి. 150 రోజుల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభించ సాలీన గిరిరాజు రకం 160-170 స్వర్ణధార రకం 180-190 గుడ్లు పెడతాయి. ఇజత్ నగర్ లోని సెంట్రల్ ఏవియేషన్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు క్వారినిర్ బిక్, క్వారిశ్యాము, హిట్ క్వారి కోళ్ల రకాలను అభివృద్ధి చేశారు.అభివృద్ధి చేసిన పెరటికోళ్లు ఎక్కువ బరువు తుగతాయి. ఆకర్షణియంగా ఉంటాయి. గుడ్లు ఉత్పత్తి, వ్యాధి నిరోధికశక్తి ఎక్కువ. సాలిన 160-180 గుడ్లు పెడతాయి. 3.5 నుంచి 4.5కిలోల బరువు తుగతాయి. ఐదు, ఐదున్నర మాసాల వయసు నుంచి గుడ్లు పెట్టడం ప్రారంభిస్తాయి. ఈ కోళ్లు గుడ్లను పొదగలేవు గనుక దేశీయ కోళ్లతో లేదా ఇంక్యూబేటర్ తో పొదిగించాలి. వ్యాధులు:- ఆరుబయట తిరిగే కోళ్లలో అంతర పరాన్నజీవుల నివారణకు ప్రతి 2 నెలలకోసారి డీవార్మింగ్ మందులు వాడాలి. ఒక రోజు వయసు కోడిపిల్లకు మెరెక్స్ టీకా, 7 వ రోజు ఆర్. డి. టీకాను వేయాలి. ప్రతికోడికి 3-4 గ్రా. చొప్పున సున్నపురాయి పొడి లేదా అల్చిప్పల పొడి అందిస్తే తగినంత కాల్షియం లభించడంతో తోలు గుడ్లు పెట్టావు. పేలు నివారణకు బుటాక్స్ మందునీళ్లు షెడ్లో పెట్టాలి.

# పసుపు రంగు మిర్చి



హైదరాబాద్, ఏప్రిల్ 17 (నమస్తే తెలంగాణ): పచ్చిమిర్చి ఆకుపచ్చ రంగులో, ఎండుమిర్చి ఎరుపు రంగులో ఉండటం చూశాం. కానీ, పసుపు రంగులో ఎండు మిరపను చూశారా? ఖమ్మం జిల్లా తిప్పారెడ్డిగూడేనికి చెందిన ఉపేందర్ పసుపు రంగు మిర్చిని సాగు చేస్తున్నాడు.ఎకరంలో సాగుచేయగా 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్టు ఆ రైతు తెలిపాడు. ఔషధ గుణా లు ఉన్న ఈ మిర్చి కొనుగోలుకు వ్యాపారులు పోటీ పడుతుండటంతో క్వింటా రూ.70 వేలు పలుకుతున్నది.నిరుడు అక్టోబర్, నవంబర్లో పసుపురంగు మిర్చి ధర క్వింటాకు రూ.1.25 లక్షలు పలికినట్టు రైతు ఉపేందర్ తెలిపారు. తన పంటను ఇప్పు డు విక్రయించకుండా అధిక ధర కోసం కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచినట్టు చెప్పాడు. పసుపురంగు మిర్చి సాగుకు ఇతర ప్రాంతాల రైతులు ఆసక్తి చూపుతున్నారు.

## ఉసిరి పొడి.. సరికొత్త రాబడి..

## అధునాతన టెక్నాలజీని ఆవిష్కరించిన సీఎఫ్టీఆర్ఐ



సహజ ఆహార ఉత్పత్తులకు ఇటీవల కాలంలో విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దీంతో ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీని శాస్త్రీయంగా అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ కేంద్రంగా కృషి చేస్తున్న సెంట్రల్ ఫుడ్ టెక్నోలాజికల్ రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ (సీఎఫ్టీఆర్ఐ).. తాజాగా ఉసిరికాయల పొడిని ఆధునిక విధానంలో తయారు చేసేందుకు సరికొత్త టెక్నాలజీని ఆవిష్కరించింది. స్వయం ఉపాధి సంఘాలతోపాటు యువ పారిశ్రామికవేత్తలకు సరికొత్త ఉపాధి అవకాశం లభిస్తుందని సీఎఫ్టీఆర్ఐ వర్గాలు పేర్కొన్నాయి.

ఆధునిక పద్ధతిలో ఉసిరిపొడి తయారీ

ఉసిరికాయలను కొనేముందు క్వాలిటీని చెక్ చేసుకొంటారు.

70-80 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న వేడి నీటిలో శుభ్రం చేస్తారు.

8-10 గంటలపాటు 40-50 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే ప్రత్యేక క్యాబినెట్ డ్రైయ్యర్స్‌ను వినియోగించి ఎండబెడతారు.

ఇలా ఎండిన కాయలను పొడిగా మారుస్తారు.

అంతర్జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ నిబంధనల ప్రకారం తయారు చేసే ఈ పొడిని ఎగుమతి చేసుకోవచ్చు.

# స్వయంభువుడు తాడ్ బండ్ వీరాంజనేయుడు



**భాగ్యనగరంలో ఏటా నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. స్వామివారీ సేవలతో మొదలయ్యే ఈ వేడుకలు శోభాయత్రతో ఘనంగా ముగుస్తాయి. ఏటా చైత్ర పౌర్ణమిరోజు హన్ మాన్ (చిన్నజయంతి), వైశాఖ బహుళదశమినాడు (పెద్ద హను మాన్) జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. లక్షలాది దీక్షాపరులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తారు. ముఖ్యంగా పెద్ద హన్ మాన్ జయంతి సందర్భంగా మూడురోజుల పాటు హెూమం యాగాదులు నిర్వహిస్తారు. నేడు పెద్ద హనుమాన్ జయంతి ఈ సందర్బంగా సికింద్రాబాద్ లోని సిక్ విలేజ్ లో ఉండే ప్రముఖ హనుమాన్ టెంపుల్ తాడ్ బండ్ వీరాంజనేయస్వామి దేవాలయం పై ప్రృతేక కథనం.**





- తాడ్ బండ్ ప్రాంతంలో నెలకొన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం స్వయంభువుడని ప్రతీతి. మొగలులు, రాజపుత్రులు, కుతుబ్ షాహీలు ఈ దేవాలయం కోసం కొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెబుతుంటారు.
- ఇక్కడ ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే... హనూమాన్ వైవాహిక జీవితానికి సంబంధించిన విశేషాలు శిలాఫలకం పై ఉంటుంది. నవ వ్యాకరణంలో చివరి నాలుగు అంకాలను పూర్తి చేయాలంటే ఖచ్చితంగా గృహస్తుడై ఉండాలని, ఇందుకోసం తన కమార్తె సువర్చలను వివాహం చేసుకోవాలని స్వామివారికి గురువైన సూర్యుడు సూచిస్తాడు. ఇందుకు అంగీకరించిన ఆంజనేయుడు ఆమెను వివాహమాడతాడు. కానీ, ఆపై బ్రహ్మచారిగానే కొనసాగాడు. ఇక సువర్చల స్వామివారి ధ్యానంలోనే తన శేష జీవితాన్ని గడిపేస్తుంది. ఇక్కడ వీరిద్దరి ప్రతిమలు ఇక్కడ మనకు గోచరిస్తాయి.
- గర్భాలయం మొత్తంను గ్రానైట్ రాయితో నిర్మించారు. ముఖమండపం విశాలంగా ఉంటుంది. విమాన గోపురం, మహారాజ గోపురాలతో శోభాయమానంగా ఉంటుంది.
- 40 రోజులపాటు జరిగే మండల దీక్షలు, మండల ప్రదక్షిణాలు, మండల అభిషేకాల కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాదు, పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. మండల ప్రదక్షిణాలు మరియు పూజల కోసం ప్రత్యేకంగా నలభై రోజులపాటు ఇక్కడే ఉండాలని కోరుకుంటారు.
- భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాకులు పలు సత్రాలను నిర్మించారు. సత్రాలతో పాటు భోజనశాలలు తదితర సౌకర్యాలు ఈ మందిరంలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు.
- ఈ ఆలయం రజత, బంగారు జూబ్లీ ఉత్సవాలను కూడా జరుపుకుంది
- ప్రతి మంగళ, శనివారాలలో ఇక్కడ కోలాహలం మాములుగా ఉండదు. వేల సంఖ్యలో స్వామివారి దర్శనార్థం తరలివస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని రకాల వసతులను విస్తృతంగా ఏర్పాటు చేస్తారు.
- వాహన పూజకు ఈ ఆలయం బాగా ఫేమస్.
- తక్కువ సొమ్ముతో పెళ్ళి వేడుకలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు నిర్వహించుకునేందుకు ఓ కళ్యాణ మండపం కూడా ఉంది. కళ్యాణ మండపం అద్దెకు తీసుకున్నవారికి అధిక గదులు కేటాయిస్తారు. (కళ్యాణ మండపం బుకింగ్ కోసం : శ్రీ క్యాస లక్ష్మీ నారాయణ, ట్రస్టీ ఫోన్ నెం: 040 - 656 41 658. గదుల కేటాయింపుల కోసం ఫోన్ నెం. 040 -664 99 966, 98490 18297)

దర్శన వేళలు :
- ప్రతిరోజూ (మంగళ, శనివారాలలో తప్ప) ఉదయం 5. 00 గంటల నుండి 11.30 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 8.30 వరకు.
- మంగళవారం ఉదయం 4.00 గంటల నుండి 12.00 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 9.00 వరకు
- శనివారం ఉదయం 4.00 నుండి 12.30 వరకు

**మంగళ, శనివార అభిషేకాల సమయం :**
- అభిషేకం ఉదయం 4.00గంటలకు
- మిగతా రోజులలో అభిషేకం ఉదయం 5.00 గంటలకు. (అభిషేకం తరువాత సింధూర అలకారం మరియు విశ్వరూప అలంకారం ఉంటాయి)

వాహన పూజ మరియు అర్చన సమయ వేళలు :
- ప్రతిరోజూ (మంగళ, శనివారాలు తప్ప) ఉదయం 8.30 గంటలనుండి 11.00 వరకు తిరిగి సాయంత్రం 4.30 గంటలనుండి 8.00 వరకు- మంగళవారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 8.30 వరకు.- శనివారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 10.00 వరకు. హనూమాన్ జయంతి సందర్భంగా భక్తులు కోలాహలంగా నిర్వహించే శోభాయాత్ర ఈ తాడ్ బండ్ ఆలయం వద్దే ముగుస్తుంది. దీంతో ఇక్కడ పోలీసులు ప్రత్యేకమైన నిఘాతోపాటు గట్టి భద్రత చర్యలు తీసుకుంటారు.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రదు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుయన్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం - త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు. పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కెశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్థాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దద్కెన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.

ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది. స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# సర్వైకల్ క్యాన్సర్ రాకుండా..



డాక్టర్ గారూ నమస్తే. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఏ వయసులో వేసుకోవాలి. ఇలాంటి క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లు మార్కెట్‌లో ఇంకేమైనా ఉన్నాయా? ఎంత ఖర్చు అవుతుంది? ఎక్కడ లభిస్తాయి?

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్లను తొమ్మిదేళ్ల నుంచి పదిహేనేళ్లలోపు ఆడపిల్లలైతే.. రెండు డోసులు వేయించాలి. తొలిడోసు తర్వాత ఆరునెలలకు మరో డోసు వేస్తారు. ఒక్కో డోస్ రెండు వేల దాకా అవుతుంది. పెద్దవాళ్లు కూడా వేయించుకునే వీలుంది. నిజానికి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను 45 ఏళ్ల వయసులోనూ తీసుకోవచ్చు. కాకపోతే, పెళ్లికి ముందు అయితే మంచిది. ఎందుకంటే, ఈ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. ఇది సంభోగం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. హెచ్‌పీవీలో చాలా రకాలు ఉంటాయి. అలా అని, అన్నిటి వల్లా క్యాన్సర్ రాదు. హైరిస్క్ హెచ్‌పీవీ వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుంది. శరీరంలో ఉండేది మామూలు వైరసా, హైరిస్క్ వైరసా అనేది బయటికి తెలియదు కాబట్టి, లైంగిక జీవితం ప్రారంభించకముందే ఈ వ్యాక్సిన్లు తీసుకుంటే మంచిది. ఇవి వేయించుకున్నా సరే.. పెళ్లయ్యాక లేదా సెక్స్ జీవితం ప్రారంభించిన మూడేళ్ల తర్వాత పాప్‌స్మియర్ తప్పకుండా చేయించుకోవాలి. పదిహేను దాటాక అయితే, మొదటి డోసు తర్వాత రెండు నెలలకు ఒకటి, ఆరునెలలకు మరొకటి చొప్పున మూడు డోసులు తీసుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా దాదాపు 80 శాతం వరకూ ఇవి నియంత్రించగలవు. మిగతా క్యాన్సర్లకు ఎలాంటి వ్యాక్సిన్లూ అందుబాటులో లేవు. ఏ వయసు వాళ్లయినా వేసుకోగలిగే మరో వ్యాక్సిన్ హెపటైటిస్-బి. ఇది లివర్ క్యాన్సర్ రాకుండా అరికడుతుంది. కామెర్లతో వచ్చే ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. హెపటైటిస్-బి పరీక్ష నెగెటివ్ వస్తే ఈ డోస్ వేయించుకోవచ్చు.

# రైతుకు రొక్కం.. చేనుకు శోభ!



మా నాన్న భద్రయ్య హెడ్ మాస్టర్. సొంతూరు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మాకు యాభై ఎకరాల సేద్యం ఉంది. కూలీలు ఉన్నా కుటుంబ సభ్యులు కూడా కష్టపడక తప్పదు. చదువుకునే రోజుల్లో నేనూ పొలానికి వెళ్లేదాన్ని. అప్పట్లో ఇన్ని పనిముట్లు లేవు. ఇన్నిన్ని వంగడాలు లేవు. నేను హైదరాబాద్‌లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ చదివాను. అప్పట్లో హైదరాబాద్‌లో మత ఘర్షణల వల్ల చాలా రోజులు కాలేజ్ మూసేశారు. క్లాసులు సక్రమంగా జరిగేవి కాదు. దీంతో ఎంసెట్ సరిగా రాయలేకపోయాను. చదివితే వ్యవసాయ శాస్త్రమే చదవాలనే పట్టు దలతో డిగ్రీలో చేరలేదు. ఎంసెట్ రెండో ప్రయత్నంలో మంచి ర్యాంక్ వచ్చింది. బీఎస్సీ (అగ్రికల్చర్)లో చేరాను. రెండో సంవత్సంలో ప్లాంట్ బ్రీడింగ్ పరిచయమైంది. కొత్త వంగడాల గురించి ఇందులో ఉంటుంది. పీజీలో ప్లాంట్ బ్రీడింగ్ చదవాలంటే ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రావాలి. అందుకే పట్టుదలగా చదివాను. ఫస్ట్ ర్యాంక్ సాధించాను. ఎమ్మెస్సీలో ప్లాంట్ బ్రీడింగ్ స్పెషలైజేషన్ చేశాను. సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ రీసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది. ధార్వాడ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో చేరాను. పొద్దుతిరుగుడు పంటలో పేరెంటల్ లైన్స్ (ఆడ, మగ) సాగు మీద పరిశోధన చేశాను. మూడేళ్లలోనే పీహెచ్‌డీ పట్టా సాధించాను.

## వరంగల్ కంది

పీహెచ్‌డీ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం వచ్చింది. మూడేళ్ల తర్వాత ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిస్ట్ కొలువు వరించింది. నన్ను ప్రత్యేక బాధ్యతలతో వరంగల్‌లోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు పంపారు. అప్పట్లో ఇంత నీటి లభ్యత లేదు. ఆరుతడి పంటలే ఎక్కువ. కంది చేలు వైరస్‌ను తట్టుకోలేకపోయేవి. తక్కువ దిగుబడి పంటలనే రైతులు సాగు చేసేవారు. అధిక రాబడినిచ్చే, వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్తరకం వంగడాలపై అక్కడ పరిశోధన జరిగేది. నేనూ భాగస్వామిని అయ్యాను. డబ్ల్యూఆర్‌జీఈ93, డబ్ల్యూఆర్‌జీఈ97, డబ్ల్యూఆర్‌జీ255 వంగడాలను అభివృద్ధి చేశాం. తెలంగాణ రైతులు అత్యధికంగా సాగు చేస్తున్నది ఈ కంది వంగడాలనే. ఆపైన కరీంనగర్‌లోని మొక్కజొన్న పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యాను. ఇక్కడ ఎండు తెగులును తట్టుకునే హైబ్రిడ్ మొక్కజొన్న కేఎన్ఎంహెచ్4010131, యాసంగిలో తక్కువ కాలంలో దిగుబడి నిచ్చే కేఎన్ఎంహెచ్ 4010141 పేరెంటల్ లైన్స్‌ని అభివృద్ధి చేశాం.

## నెంబర్ వన్ సీడ్

పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో అసోసియేట్ బ్రీడర్‌గా వరి వంగడాలపై పరిశోధన చేశాను. ఉల్లికోడు పురుగు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారంగా తక్కువ వ్యయంతో, అధిక లాభాలిచ్చేలా కొత్త వంగడాల రూపకల్పనకు పూనుకున్నది మా బృందం. రెండేళ్లు కష్టపడి 'ప్రద్యుమ్న' రకం తయారు చేశాం. ఇది తక్కువ కాల పరిమితిలో మంచి దిగుబడిని ఇస్తుంది. వానకాలం, యాసంగి పంటగా వేసుకోవచ్చు. ఉల్లికోడును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 'బతుకమ్మ' రకం వరి వంగడాన్నీ మేమే అభివృద్ధి చేశాం. సన్న వడ్లలో 'జేజీఎల్ 24423' రకం వంగడాన్ని అభివృద్ధి చేశాం. ఈ రకం వరిని సాగుచేస్తే మొక్క పడిపోదు. గింజ రాలిపోదు. సన్న వడ్లలో అధిక దిగుబడినిచ్చే 'కేఎన్ఎం1638' వంగడాన్నీ అభివృద్ధి చేశాం. మన రైతుల ప్రాధాన్యం ఈ వరి వంగడాలే. తెలంగాణలో సాగు అవుతున్న వరిలో కేఎన్ఎం1638, జేజీఎల్24423లే ఎక్కువ.

## బ్రీడ్ లీడర్

అయిదేళ్ల క్రితం.. నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు సీనియర్ సైంటిస్ట్‌గా బదిలీ అయ్యాను. ఇక్కడ ఆగ్రో ఫారెస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నాను. ట్కట్కప్లై ఉడ్ పరిశ్రమ దేశంలో శరవేగంగా ఎదుగుతున్నది. ఆ కంపెనీలకు కావాల్సిన చెక్క మన దగ్గర అందుబాటులో లేదు. మన వేప ఉద్యాన సాగుకు అనువైంది కాదు. కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడి తగ్గుతుంది. కొమ్మలు కత్తిరించడం రైతుకు సమస్యే. వీటిని అధిగమించేందుకు మలబార్ వేపతో ఎన్‌టీపీఎంబీ01 అనే మ్యూటెంట్ (ఉత్పరివర్తనం చెందించిన) వేపను అభివృద్ధి చేశాను. ఈ వేపచెట్టు నిలువుగా పెరుగుతుంది.

కొమ్మలు వాటంతట అవే రాలిపోతాయి. తెలంగాణలో ఉద్యాన పంటలు పెరుగుతున్నాయి. టమాట, వంగ లాంటి మొక్కల పెంపకానికి ఊతంగా నిలువు కర్రల సాయం అవసరం అవుతుంది. ఇప్పటి వరకు మన రైతులకు ఈ సమస్యపై అవగాహన లేదు. భవిష్యత్ అవసరాల కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన పద్దెనిమిది వెదురు జాతులను నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పెంచుతున్నాం. ఉద్యాన పంటల సాగులో వీటి ఉపయోగాన్ని అధ్యయనం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాల కోసం టిష్యూ కల్చర్ ద్వారా కొత్తరకం వెదురు మొక్కను అభివృద్ధి చేసే పనిలో ఉన్నాను. తెలంగాణ రైతులకు ఇది మా కానుక.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట



పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా%ా

తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్




కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

## మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చు తున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జీ, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# గోరింటాకు చేతులు కాళ్లకే కాదు.. ఇప్పుడు వీపు దాకా పాకేసింది!



గోరింటాకు అరచేతిలో పండితే అందం. కాళ్లను చుడితే ముస్తాబు. అదే రవికగా మారిపోతే.. వీపునూ చేతులనూ అలంకరిస్తే.. కొత్త ట్రెండ్! అవును.. ఇప్పుడు బ్లౌజ్ మెహందీ సరికొత్త ట్రెండ్. అతిసాదా అలంకరణ నుంచి నిండైన నగల డిజైన్ల దాకా ఎన్నో రకాలు.. మెహందీ రవికల్లో కనువిందు చేస్తున్నాయి.మెహందీ ఫంక్షన్ ఎంత ఘనంగా చేసుకున్నా, గోరింటాకులో ఎన్ని కొత్త డిజైన్లు ప్రయత్నించినా.. అలంకరించేది కాళ్లకూ, చేతులకేగా! ఎక్కడ చూసినా, ఎన్నేళ్లు గడిచినా ఇంతేనా.. అనుకునే ఆధునిక పెళ్లి కూతుళ్ల కోసం మెహందీ డిజైనర్లు సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చారు. చూడగానే వావ్ అనిపించేలా, కళ్లతో చూస్తే కాదనలేని విధంగా కొంగొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బ్లౌజ్ మెహందీ డిజైన్లు నేటి తరం పెళ్లి కూతుళ్ల బ్యాక్‌లెస్ జాకెట్లకు కొత్త అలంకారం.

**ఎన్నో ఎన్నెన్నో..** మెహందీలో ఉన్నట్టుగానే ఇందులోనూ ఎన్నో రకాల డిజైన్లు అందాలొలికిస్తున్నాయి. విభిన్న మోటిఫ్ ప్రింట్లతో అచ్చం నిజం బ్లౌజ్‌లా కనిపించేలా, వెనక బటన్లు, అంచువెంట వేసే పూసలు, లేసులను కూడా అచ్చు గుద్దినట్టు ఇందులో చూపిస్తున్నారు కళాకారులు. వీపు మీద టాజిల్స్ వేలాడినట్టు, చిన్ని గంటలు వరుస కట్టినట్టూ కనికట్టు చేస్తున్నారు. ఆడపిల్లలకు వర్క్ బ్లౌజుల మీద ఉండే ఇష్టాన్ని గమనించి గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినట్టు అనిపించే డిజైన్లనూ ఆవిష్కరిస్తున్నారు. పూలు, లతలు, మామిడి పిందెలు, ఏనుగులలాంటి మోటిఫ్‌లను ఇందుకోసం వాడుతున్నారు. వీపు మీద, చేతుల మీద నాజూగ్గా వచ్చే జాలీ వర్క్ ముద్దు గుమ్మలను మరింత ముగ్ధ మనోహరంగా చూపిస్తుంది.

మరింత సునిశితంగా ఉండే నగల డిజైన్లను చేయి తిరిగిన కళాకారులు ఈ బ్లౌజ్ మెహందీలో మెరిపిస్తున్నారు. చీరతో పాటు ఫ్యాషనబుల్ డ్రెస్సుల మీదకీ నప్పేలా మాడ్రన్ జువెలరీ డిజైన్లతోనూ మెహందీని పెడుతున్నారు. బ్యాక్ ఓపెన్ బ్లౌజ్‌ల కోసం పల్లకీ తరహా డిజైన్లు అదుర్స్ అనిపిస్తున్నాయి. చేతులకు ఒకరకంగా, బాడీకి మరోరకంగా వచ్చే డిజైన్లు ఎక్కువ మందికి ఫేవరెట్‌గా ఉంటున్నాయి. బ్యాక్‌లెస్ కాకుండా స్లీవ్‌లెస్ మాత్రమే వేసుకునే వాళ్లకోసం అరచేతిలో మొగ్గ తొడిగిన గోరింటకు మ్యాచింగ్‌గా చేతులకూ డిజైన్‌ను వేస్తున్నారు. ఇవైతే పెళ్లికూతుళ్లకే కాదు, విడిగా ఈవెంట్లకు వేసుకునేందుకూ నప్పుతాయి. ఇక నుంచీ అరచేత మాత్రమే కాదు అందాల వీపుమీదా గోరింట మొగ్గ తొడుగుతుందన్న మాట!

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది. రుణాలు తీసుకునే రైతులకైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది. దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన్న, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావారణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాలైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏదైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**



1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు (ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూలై -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డైరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.



ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి. అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి. నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్‌గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోళీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంధ్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి. సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి. దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి. బొప్పాయిలో జూలై-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు. సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి. ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డైఫెన్‌కొనజోల్ 25% ఇ.సి.0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథైల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి.0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.

తోటపంటలు:జీడిమామిడి తోటలలో జూలై నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూలై నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి. కొబ్బరి చెట్టుపైభాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వ కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వుకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్చమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును). తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి. విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి. కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును. ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి. కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:**గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డైకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి. మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూలైలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాలైతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాలైతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి. నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.

## ఎడిటోరియల్

# వలసదారులకు నో ఎంట్రీ

అభివృద్ధి చెందిన, అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థలు నెలకొని ఉన్న కొన్ని దేశాలు ప్రస్తుతం అలజడులకు లోనవుతున్నాయి. అక్రమంగానో, సక్రమంగానో తమ దేశాల్లోకి ప్రవేశించి, తిష్టవేసుకుని కూర్చున్న వలసదారులవల్ల తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అడుగంటడమే కాకుండా, శాంతిభద్రతల సమస్య తలెత్తుతోందని, తమ జాతీయ, సాంస్కృతిక విలువలు తరిగిపోతున్నాయని ఆయా దేశస్థులు సాగిస్తున్న ఆందోళనలు అర్థం చేసుకోదగినవే. ప్రపంచ దేశాలకు పెద్దన్నగా వ్యవహరించే అమెరికాలో స్వయంగా అధ్యక్షుడే వలసలకు వ్యతిరేకంగా ఉక్కుపాదం మోపుతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' నినాదంతో ఉద్యోగ, వ్యాపార విషయాల్లో అమెరికన్లకే పెద్దపీట వేస్తూ వలసదారులపై కఠినమైన ఆంక్షలు విధించడం మొదలుపెట్టారు. పదవిలోకి వచ్చీరాగానే అక్రమంగా తమ దేశంలో తిష్టవేసుకు కూర్చున్న అక్రమ వలసదారుల్ని సైనిక విమానాల్లో వెనక్కు పంపేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇప్పుడు విదేశీయుల రాకపైనా కఠినమైన ఆంక్షలు మోపుతున్నారు. తద్వారా అన్ని రంగాల్లో అమెరికన్లకే పెద్దపీట వేయాలన్నది ఆయన ఆకాంక్ష. ఇతర దేశాలనుంచి వచ్చి తమ దేశంలో చట్టబద్ధంగా ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్నవారి వల్ల స్వదేశీయులకు ఉపాధి కరవవుతోందన్నది ఆయన ఆక్రోశం. ఇప్పుడు ఆయన ఆలోచనలను అందిపుచ్చుకున్న అమెరికన్లు కూడా వలసలపై నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వైఖరి చట్టబద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న ఇతర దేశీయులకు ప్రాణసంకటంగా మారింది. అడపాదడపా వారిపై దాడులు జరుపుతున్న కొందరు దుండగులు అమెరికాను వదిలివెళ్లకపోతే ఇలాంటి దాడులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇదే తరహాలో బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐర్లండ్ వంటి దేశాల్లోనూ ప్రజాఉద్యమాలు మొదలయ్యాయి. ఆస్ట్రేలియాలో 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' అని నినదిస్తూ అనేక నగరాల్లో వలసలకు వ్యతిరేకంగా ర్యాలీలు జరుగుతున్నాయి. తాజాగా బ్రిటన్ లోనూ ఈ ధోరణి మొదలైంది. రెండు రోజుల క్రితం 'యునైట్ ది కింగ్డమ్' అంటూ బ్రిటన్ వాసులు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, అక్రమ వలసలను తెగనాడుతూ చేసిన ప్రదర్శన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. సుమారు లక్షన్నరమంది నిర్వహించిన ఈ ర్యాలీ లండన్ చరిత్రలోనే కనీవినీ ఎరుగనిదిగా చెబుతున్నారు. గడచిన పదేళ్లలో బ్రిటన్‌కు వలసలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయన్నది వాస్తవం.

# జీఎస్‌టి కొత్త శ్లాబులు.. కమలానికి కలిసొచ్చేనా!

జిఎస్‌టి శ్లాబుల మార్పు అంశాన్ని బలమైన రాజకీయ అస్త్రంగా మల్చుకొనేందుకు బిజెపి సిద్ధమవుతోంది. ఇప్పటికే అమలులోనున్న జిఎస్‌టి విధానంతో ప్రధాని నరేంద్ర మోడీ కేవలం కార్పొరేట్ శక్తులకే మేలు చేశారని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తూ వచ్చారు. వాటిని ఎదుర్కొనేందుకు తాజాగా జిఎస్‌టి శ్లాబుల మార్పుతో తాము పేద, సామాన్య, మధ్య తరగతి పక్షమని చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంతగా మిడిల్ క్లాస్‌కు ప్రధాని మేలు చేశారని బిజెపి అంటోంది. మోడీ వల్లనే ఈ రోజున మధ్యతరగతి పేదవర్గాలు అనూహ్యంగా లబ్ధి పొందుతున్నాయని జనంలోకి వెళ్లి గట్టిగా చెప్పుకొనేందుకు బిజెపి ప్రయత్నలు సాగిస్తోంది. వాస్తవానికి జిఎస్‌టి శ్లాబుల వల్ల సామాన్య, మధ్యతరగతికి ఊరట లభిస్తున్నది. కానీ మోడీ సర్కార్ ఈవర్గాలకు దీపావళి, దసరా కానుక ఇచ్చింది అనడం ఎంతవరకు సమంజసమన్నది ఆలోచించాలి. అదేసందర్భంలో జిఎస్‌టి శ్లాబుల మార్పు కారణంగా 12%, 28% శ్లాబులను ఎత్తివేసి కేవలం 5%, 18% శ్లాబులు మాత్రమే కొనసాగించనున్నారని, వీటి వల్ల కేంద్రం రూ. 48,000 కోట్ల ఆదాయం కోల్పోతుందని రెవెన్యూ శాఖ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవ వెల్లడించారు. నల్లచట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతన్నలు ఉద్యమమే నడిపితే గానీ వాటి రద్దుకు దిగిరాని మోడీ సర్కార్ ఎవరూ కోరకుండానే జిఎస్‌టి శ్లాబులను మార్చి పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేందుకు సిద్ధమైందంటే కాస్త ఆలోచించాల్సిన విషయమే. అందుకే మోడీ సర్కార్ అమలు చేయనున్న జిఎస్‌టి శ్లాబుల మార్పు నిర్ణయం వెనుకఉన్న మర్మమేమిటీ అన్నది ఇక్కడ ఆలోచన చేయాలి. ఈ జిఎస్‌టి శ్లాబుల మార్పు వల్ల ప్రజలకు అవసరమయ్యే నిత్యావసర వస్తువులు చాలా వరకు జీరో శాతం జిఎస్‌టి లేదా 5% జిఎస్‌టి పరిధిలోకి రానున్నాయన్నది అందరికీ తెలిసిందే. ఇప్పటికే అమలులోనున్న జిఎస్‌టి విధానంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటాయన్నది కూడా వాస్తవం. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటినా పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజల నెలసరి సంపాదనలో మాత్రం ఆ మేర పెరుగుదల కనిపించలేదు. అంటే అరకొర ఆదాయంతో ఈ వర్గాల కొనుగోలుశక్తి తగ్గింది. పేద, సామాన్య, మధ్య తరగతి వర్గాలు నిత్యావసర వస్తువుల కొనుగోలుకోసం తీర్చగలిగినంత మేరకే అప్పులు చేస్తారు. తాహత్తుకు మించి అప్పులు చేయరు. అవసరమైతే సర్దుబాటు ధోరణీని అవలంబిస్తారు. అంటే నిత్యావసర వస్తువులలో కూడా కచ్చితంగా అవసరమైన వాటినే కొనుగోలు చేస్తారు. అది కూడా తమ ఆదాయం మేర వాటికి అనుగుణమైన పరిమితిలో కొనుగోలు చేస్తారు. ఇది సామాన్య, మధ్య తరగతి ప్రజల స్వభావం. అంటే ఎక్కువ మోతాదులో జిఎస్‌టిని నిత్యావసర వస్తువుల మీద విధిస్తే వాటి కొనుగోలు కూడా తగ్గుతుంది. అంటే ప్రజల కొనుగోలుశక్తి తగ్గితే వ్యాపార లావాదేవీలపై వాటి ప్రభావంపడి కేంద్రానికి జిఎస్‌టి రూపంలో వచ్చే ఆదాయం కూడా తగ్గుతుంది. అంటే మోడీ సర్కార్ ఇప్పటికే అమలు చేస్తున్న జిఎస్‌టి విధానంతో సామాన్య, మధ్యతరగతి వర్గాల కొనుగోలుశక్తి తగ్గి ఆ మేర జిఎస్‌టి రూపంలో కేంద్రానికి వచ్చే ఆదాయం కూడా తగ్గి వుండే అవకాశాలు ఉన్నాయి. అంటే ఇక్కడ జిఎస్‌టి ఆదాయం తగ్గివుంటే అది మోడీ సర్కార్‌కు నష్టం వచ్చేంతగా కాదని గుర్తించాలి. సామాన్య, మధ్యతరగతి వర్గాల నుంచి అధిక పన్నుతో పీడించి వసూలు చేయాలనుకొనే ఆదాయ అంచనాల్లో కాస్త తగ్గుదల కనిపించవచ్చు. అదే జిఎస్‌టి పన్ను తగ్గిస్తే నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సామాన్య, మధ్యతరగతి వర్గాల కొనుగోలుశక్తి పెరిగి పన్ను రూపంలో కేంద్రానికి వచ్చే ఆదాయం పెరిగే అవకాశముంటుంది.

ఇదే లాజిక్ ను ఇపుడు మోడీ సర్కార్ జిఎస్‌టి శ్లాబ్బుల సవరణలో ప్రదర్శించింది. మరోవైపు ఈ జిఎస్‌టి సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ప్రస్తుతం భారతదేశ జిఎస్‌టి సుమారు రూ. 330 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో వినియోగం వాటా రూ. 202 లక్షల కోట్లు. జిఎస్‌టి రేట్లు తగ్గడం వల్ల ధరలు తగ్గి, ప్రజలు ఎక్కువ వస్తువులు కొనుగోలు చేస్తారు. జిఎస్‌టి తగ్గింపు వల్ల ప్రజల వినియోగం కనీసం 10 శాతం పెరిగినా, దేశ ఆర్థిక వ్యవస్థకు అదనంగా రూ. 20 లక్షల కోట్లు జత అవుతుందని అంచనా వేశారు. వాస్తవానికి జిఎస్‌టి శ్లాబుల మార్పుతో కేంద్రానికి రూ.48,000 కోట్ల నష్టం తాత్కాలికంగా జరిగినా, ధరల తగ్గుదలతో ప్రజలు కొనుగోలుశక్తి పెరిగితే ప్రభుత్వ ఖజానాకు అదనంగా రూ. 20 లక్షల కోట్లు జత అవుతుందన్నది మోడీ సర్కార్ లెక్క. దీనిని బట్టి చూస్తే మోడీ సర్కార్ ఈ జిఎస్‌టి శ్లాబుల మార్పుతో పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు దసరా, దీపావళి కానుక ఇచ్చిందా లేక తాను ఈ కానుక పొందుతుందా అన్నది ఇక్కడ స్పష్టమవుతోంది. వచ్చే ఏడాది చూస్తే తమిళనాడు, పశ్చిమబెంగాల్ ఎన్నికలు ఉన్నాయి. ఇక 2027లో ఉత్తరప్రదేశ్, గుజరాత్ వంటి రాష్ట్రాల ఎన్నికలు ఉన్నాయి. వీటిలో పాటు మరికొన్ని కీలక రాష్ట్రాలున్నాయి. వివిధ రాష్ట్రాల ఎన్నికలు ముందుంటే మరోవైపు ఇండియా కూటమి తరఫున ప్రారంభమైన ఓట్ చోర్ గద్ది ఛోడ్ ఉద్యమం మరోవైపు బిజెపికి పెనుసవాళ్లు విసురుతోంది. దీంతో తాజాగా కేంద్రంలోని మోడీ సర్కార్ జిఎస్‌టిలో మార్పులు తీసుకొచ్చి తమది సామాన్యుడి, మధ్యతరగతి ప్రభుత్వమని చెప్పుకొనే ప్రయత్నం చేస్తోంది. దాదాపు పదకొండేళ్ల మోడీ పాలనలో జిఎస్‌టి నిర్ణయాలతో పేద, సామాన్య, మధ్యతరగతి ప్రజలు నష్టపోయింది ఎంతో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ప్రజల కడుపు మాడ్చి ఎన్నికలకు ముందు బిర్యాన్నీ ఫ్రీ అని ప్రకటించి పబ్బం గడుపుకోవడం రాజకీయ పార్టీల నైజం. ఈ విషయంలో బిజెపి అన్ని పార్టీల కంటే పదిఆకులు ఎక్కువే చదివింది. ఈ కోవలోనిదే తాజాగా చేసిన జిఎస్‌టి శ్లాబు మార్పుల నిర్ణయం. ఓట్ చోర్ గద్దీ ఛోడ్ ఉద్యమంనుంచి ప్రజల దృష్టిన మళ్ళీంచడం, జిఎస్‌టి తగ్గింపుతో సామాన్య, మధ్యతరగతికి పెద్ద ఎత్తున్న మేలు చేశామని చెప్పుకోవడం, మరోవైపు ప్రజలు కొనుగోలుశక్తిని పెంచి తన ఖజానాకు ఆదాయం పెంచుకోవడం వంటి లాజిక్ నిర్ణయమే ఈ జిఎస్‌టి శ్లాబుల మార్పు అంశాన్ని చూడాలి. సయ్యద్ నిసార్ అహ్మద్ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం త్వరలోనే ఈ భూగోళంపై అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారనుంది. అందువల్ల వ్యక్తిగత, సమిష్టి స్వేచ్ఛల పరిరక్షణకు, పెంపునకు సంబంధించి అంతర్జాతీయ ప్రమాణాలను నిర్దేశించాల్సిన ప్రత్యేక బాధ్యతను ఈ 75 ఏళ్ళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు తీసుకు వచ్చాయి. భారత త్రివర్ణ పతాకం సమున్నతంగా రెపరెపలాడుతుండగా ప్రతి ఒక్క భారతీయుడు గర్వంగా అభివాదం చేస్తుంటే, ఆ పతాకంలోని మువ్వన్నెలు సమ్మిళితమైన సంస్కృతిని మనకు గుర్తు చేయాలి. ఈ సంస్కృతే ప్రపంచంలోని విశిష్టమైన, అతి గొప్ప ప్రజాస్వామ్యాన్ని మనకు అందించింది. ఈ చారిత్రక సందర్భంగా, నిరంకుశపూరితమైన అహంకారం మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను హరించేందుకు అనుమతించబోమని లేదా విద్వేషాలను రెచ్చగొట్టి భారతీయుల సమైక్యతను దెబ్బ తీసేందుకు అనుమతించ బోమని మనం తీర్మానించుకోవాలి. జాతీయ పతాకానికి మనం ఘనంగా సమర్పించగలిగిన వందనం ఇదే. ఉక్కిరిబిక్కిరి చేసిన వలస పాలన నుండి బయటపడి విస్తృతమైన బ్రిటీష్ పాలిత భూభాగాలు, సంస్థానాల నుండి ఒక దేశంగా భారత్ ఆవిర్భవించింది. ఈ ఐక్యత ఏదో రాత్రికి రాత్రే హఠాత్తుగా సాకారమై పోలేదు. మహాత్మా గాంధీ రగిల్చిన స్ఫూర్తితో, విదేశీ పాలనను అంతమొందించాలని భావించే భారతీయులందరినీ సమైక్య పరిచిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేతృత్వంలో ఇది సాకారమైంది. బహుళ భాషలు, మతాలు, కులాలు, సామాజిక హోదాలతో నిమిత్తం లేకుండా, స్త్రీ పురుష భేదం లేకుండా భారతీయులందరినీ ఈ ఉద్యమం ఏకం చేసింది. ఆ సమైక్యత భారత దేశానికి చాలా అమూల్యమైనది. భారతీయ గుర్తింపును చిన్నాభిన్నం చేసే మతోన్మాద విచ్ఛిన్నకర, భాషాపరమైన దురభిమానంతో కూడిన, నిర్లక్ష్య పూరితమైన కులతత్వ, లింగ వివక్షతతో కూడిన ప్రచారాల ద్వారా ఈ సమైక్యతను చెదిరిపోనివ్వరాదు. భారతీయులపైకి భారతీయులనే పురిగొల్పడం ద్వారా అటువంటి ఎత్తుగడలు తాత్కాలికమైన రాజకీయ ప్రయోజనాలను కలిగించవచ్చు. కానీ, మహత్తర దేశంగా ప్రగతి వైపు సాగే భారతదేశపు పంథాను బీటలు వారుస్తాయి. లేదా అడ్డంకులను సృష్టిస్తాయి. వలస పాలన మన సంపదలను దోచేసింది. స్వాతంత్ర్యం లభించిన తర్వాత పేద వర్ధమాన దేశంగా మనం జీవితాన్ని ఆరంభించాం. ఆ స్థాయి నుండి నేడు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు కీలకమైన, ప్రపంచంలోనే గొప్ప ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఆవిర్భవించే స్థాయికి ఎదిగాం. 1991లో ప్రారంభించిన ఆర్థిక ఉదారవాద విధానాలు మన ఆర్థికాభివృద్ధిపై నిర్ణయాత్మకమైన ప్రభావాన్ని చూపాయి. అదే సమయంలో, దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక అసమాతల అంతరాన్ని తగ్గించడమనేది ప్రభుత్వ విధాన ప్రధాన సూత్రంగా మారింది. అందరినీ కలుపుకుని పోయేలా సమ్మిళిత ఆర్థిక వృద్ధి పంథాను మనం కొనసాగిస్తున్నందున, ఆదాయ అంతరాలను మరింత విస్తరిస్తూ, సంక్షేమ ప్రయోజనాలను కేవలం ఎంపిక చేసిన కొద్దిమంది వ్యాపారవేత్తలు మాత్రమే అనుభవించడానికి మనం అనుమతించరాదు. పాధి కల్పించలేని అభివృద్ధి ఏ ఆర్థిక వ్యవస్థకూ సురక్షితమైనది కాదు. నిరుద్యోగం మన మానవ వనరులను గరిష్టంగా ఉపయోగించడానికి అనుమతించకపోవడమే కాకుండా సామాజిక అసమ్మతి, విభజన రాజకీయాలు పాదుకొనడానికి కూడా వెసులుబాటు కల్పిస్తుంది. రాబోయే పాతికేళ్ళ స్వతంత్ర భారతం వైపుగా మనం పయనిస్తున్నందున, విద్య, నైపుణ్యాలు, అనువైన ఉపాధి, యువ పారిశ్రామికవేత్తలకు, ఆవిష్కర్తలకు తోడ్పాటునందించడం ద్వారా యువతరాన్ని గరిష్టంగా ఉపయోగించుకోవడం మన లక్ష్యంగా వుండాలి. ఇందుకు విద్య, ఉపాధి కోసం దేశవ్యాప్తంగా సులభంగా రాకపోకలు అవసరం. మతోన్మాద, భాషాపరమైన అడ్డంకులు అటువంటి రాకపోకలను ఆటంకంగా తయారవుతాయి. అభివృద్ధిపై ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తాయి. ఈ ప్రమాదాన్ని భారతీయ పారిశ్రామికవేత్తలు కచ్చితంగా గుర్తించాలి. జాతీయ ఐక్యత కోసం తమ గళమెత్తాలి. విచ్ఛిన్నకర, విభజన రాజకీయాలు ఆర్థిక వ్యవస్థకు ముప్పు కలిగిస్తున్నపుడు మౌన ప్రేక్షకుల్లా చూస్తూ ఊరుకోరాదు. స్వాతంత్ర్యం తొలినాళ్ళ నుండి సైన్స్‌లో నైపుణ్యాలను పురోగతికి బాటగా భారత్ అనుసరించింది. జాతీయ శాస్త్రీయ విధానం ముందుచూపుతో సాగుతోంది. శాస్త్రీయ విజ్ఞాన నైపుణ్యాల అభ్యాసానికి, పరిశోధనకు గొప్ప సంస్థలు ఏర్పాటు చేయబడ్డాయి. భారతదేశంలోని వివిధ సాంకేతిక సంస్థలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అవార్డులు గెలుచుకున్నాయి. ఈ సంస్థల్లో చదివిన అనేకమంది విద్యార్థులు అంతర్జాతీయ పేరు ప్రతిష్టలు సాధించారు. మన రోదసి, సముద్రాల అధ్యయన శాస్త్రం, అణు కార్యక్రమాలు ఇవన్నీ కూడా మనల్ని ఎంపిక చేసిన దేశాల జాబితాలో నిలిపాయి. ఈ దేశాల శాస్త్రీయ పరాక్రమాలు, సాంకేతిక నైపుణ్యాలను యావత్ ప్రపంచం గుర్తించి, గౌరవించింది. విద్యాపరమైన సమగ్రతను పణంగా పెట్టి సాంస్కృతిక పునరుజ్జీవనాన్ని కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసే నాయకత్వం వల్ల మన శాస్త్రీయ సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అణగదొక్కబడితే అది చాలా దురదృష్టకరం. ప్రాచీన కాలం నుండి భారత్ గర్వించదగిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, సాంప్రదాయాలను కలిగి వుంది. కానీ, మన శాస్త్రీయ సమాజానికి అప్రతిష్టను తీసుకువచ్చే కుహనా సైన్స్‌కు ఒక ముసుగుగా లేదా సాకుగా మారరాదు. ప్రపంచ దేశాల సమూహంలో, సూత్రబద్ధమైన వైఖరులు అనుసరించినందుకు, వలస పాలనను వ్యతిరేకించినందుకు, రెండు అధికార గ్రూపులు ప్రపంచ ఆధిపత్యాన్ని కోరుకుంటున్న వేళ మానవ హక్కులను సమర్థిస్తూ, శాంతి ప్రయోజనాలను పెంపొందిస్తూ అలీనోద్యమానికి నాయకత్వం వహించినందుకు భారతదేశం అపరిమితమైన గౌరవాన్ని పొందింది. మన పొరుగు దేశాలతో మన సంబంధాలు చాలా వరకు సామరస్యంగా వుంటాయి. కొన్ని దేశాలతో ఘర్షణలు వున్నప్పటికీ, శాంతియుత సహజీవనానికి వెసులుబాటు కల్పించేలా అవగాహనా వారధులను నిర్మించడానికి మనం ప్రయత్నించాం. ప్రపంచ దేశాల్లో సరికొత్తగా తలెత్తే ఘర్షణలు, కొత్తగా రూపొందే పొత్తులు వున్నప్పటికీ ఈ వైఖరులనే మనం కొనసాగించాల్సిన అవసరం వుంది. ప్రపంచంలోని అనేక దేశాల్లో మరీ ముఖ్యంగా దక్షిణాసియా దేశాల్లో విశ్వసనీయ, గౌరవనీయ, మిత్ర దేశంగా మనం పరిగణించడం చాలా కీలకం. వ్యక్తిగత వైఖరులపై ఆధారపడి మన విదేశాంగ విధానం నడవడానికి మనం అవకాశమివ్వరాదు. సమర్థులైన దౌత్యవేత్తల మద్దతుతో, తెలివైన నాయకత్వం ద్వారా స్పష్టమైన చొరవలను అనుసరించాల్సి వుంది.

యువత ఆరోగ్యం, విద్య, నైపుణ్యాలను పెంపొం దించడంపై భారత్ తప్పనిసరిగా దృష్టి కేంద్రీకరించాలి. పోషకాహార లోపంతో సరైన ఎదుగుదల లేకపోవడం, రక్తహీనత వంటి సమస్యలు పునరుత్పాదక వయస్సులో వున్న మన పిల్లలు, మహిళల్లో ఎక్కువ శాతాన్ని ప్రభావితం చేస్తున్నాయని ఇటీవల చేపట్టిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్-5) మనకు గుర్తుచేస్తోంది. ఇతర రంగాల్లో ముఖ్యంగా నీరు, పారిశుధ్య రంగాల్లో పోషకాహారానికి ప్రాధాన్యమిచ్చే విధానాలను మనం ముందుకు తీసుకెళ్ళినప్పటికీ నిర్దిష్టంగా పోషకాహార కార్యక్రమాలు చేపట్టేందుకు మనం హామీ కల్పించాల్సిన అవసరం వుంది. మన ఆరోగ్య వ్యవస్థలో వున్న అనేక రకాల బలహీనతలను కోవిడ్ వెల్లడించింది. వ్యాధి పట్ల అప్రమత్తత, నిఘా దగ్గర నుండి ఆరోగ్య సంరక్షణ నిబంధనల వరకు ఆరోగ్య సేవల సామర్థ్యాలను మనం బలోపేతం చేసుకోవాల్సిన అవసరం వుంది. వివిధ రాష్ట్రాల ఆరోగ్య వ్యవస్థల పని తీరు, సామర్థ్యాల్లో అనేక తేడాలు వున్నాయి. ఆరోగ్య రంగంలో రాష్ట్రాలు మరింతగా పెట్టుబడులు పెట్టడం తప్పనిసరి. ఆరోగ్య ప్రామాణికాల్లో వెనుకబడిన రాష్ట్రాలకు మరింత తోడ్పాటు అందించేందుకు ఉద్దేశించిన కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కూడా పెట్టుబడులు పెట్టడం ముఖ్యం. అందరికీ అవసరమైన ఆరోగ్య సేవలను అందిస్తూ, తగిన ఆర్థిక రక్షణ కల్పించడం సార్వజనీన ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా వుండాలి. దేశవ్యాప్తంగా దీన్ని ఏకరీతిన మనం సాధించాల్సి వుంది. %కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆనందాన్ని, అలాగే దేశ విభజన వల్ల ఎదురైన బాధాకరమైన విషాదాలను రెండింటినీ పద్నాలుగేళ్ళ బాలుడిగా నేను అనుభవించాను. ఇలాంటి అసమ్మతి, విద్వేషం మరోసారి అనుభవంలోకి రాకుండా ఒక దేశంగా భారత్ బలంగా ఎదగాలని నేను ఆశించాను. ఈనాడు, భారత్ ఏదైతే సాధించిందో అందుకు గర్వంగా వుంది. ఈ మహత్తర దేశ భవితవ్యం గురించి కూడా చాలా ఆశాభావంతో వున్నాను. అయితే, సామాజిక సామరస్యతను కలుషితం చేసేలా, ప్రజలను విభజించేలా వేర్పాటువాద నినాదాలు, మతోన్మాద స్పర్థలు తలెత్తడం గురించి కూడా నేను ఆందోళన చెందుతున్నాను. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలను పరిరక్షించాల్సిన సంస్థలను బలహీనపరచడం, సుపరిపాలన నిబంధనలను బలపరిచే సంస్థలను తుంగలో తొక్కడం, ధనబలం, కో ఆప్టెడ్ ప్రభుత్వ సంస్థల దాడి నుండి ఎన్నికల రాజకీయాలను సంరక్షించాల్సిన సంస్థలనూ బలహీనపరుస్తున్నారు.

# అవినీతి పాలకులలకు ఇక చుక్కలే!

ఇటీవల కాలంలో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో జరిగిన పరిణామాలు యావత్ ప్రపంచాన్ని హడల్ ఎత్తించాయి. ఈ సంఘటనలతో దాదాపు అన్ని దేశాల అధినేతలు, పాలకులు, ప్రభుత్వాలు చాలా గుణపాఠాలు నేర్చుకోవలసి ఉంటుంది. ముఖ్యంగా ప్రజాస్వామ్య దేశాల్లో ప్రజలు చాలా ఓపిక, సహనం కలిగి ఉంటారు. ఓటు ద్వారా, సోషల్ మీడియా ద్వారా, పత్రికలు ద్వారా, భావప్రకటన ద్వారా తమతమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ ఉంటారు. ఇవేమీ పట్టించుకోకుండా, అధికారం చేతిలో ఉంది అని ముందుకుపోయే ప్రభుత్వాలకు ప్రజలు ముఖ్యంగా యువత ఏ రకంగా బుద్ధి చెబుతుందో గతంలో శ్రీలంకలో జరిగిన పరిణామాలు, తాజాగా నేపాల్‌లో జరిగిన పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దేశాల్లో ప్రజలు, యువత ఇంత బాహాటంగా పాలక వర్గంపై హింసాత్మక ఘటనలతో రెచ్చిపోవడానికి ప్రధానకారణాలు పాలకుల అవినీతి, బంధుప్రీతి అని గ్రహించాలి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత భారీ ఎత్తున అవినీతి, బంధుప్రీతికి పెద్దపీట వేసి, ప్రజల అవసరాలు పక్కనపెట్టడంతో చివరికి విసుగుచెందిన ప్రజలు, యువత ప్రత్యక్ష చర్యలకు పాల్పడి పాలకులను పారద్రోలుతున్నారు. నిజానికి రాజకీయాల్లోకి వచ్చిన ప్రజాప్రతినిధులు తమ వ్యక్తిగత స్వార్థం వదులుకుని ప్రజలకు సేవ చేయాలి. ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలి. ప్రజల అవసరాలు తీర్చాలి, వారి అభిప్రాయాలను గౌరవించి తదనుగుణంగా పాలన అందించాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజాదర్బార్ తరచూ నిర్వహిస్తూ ప్రజాసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి. కానీ నేటి పాలకులు ఎన్నికైన వరకూ ప్రజలే దేవుళ్ళు అంటూ పొగిడి, ఓట్లు, సీట్ల దండుకుని తదుపరి ప్రజలకు దూరం జరగడంతో ప్రజా వ్యతిరేకత మూటకట్టుకుంటున్నారు. అవినీతి, బంధుప్రీతి భారీస్థాయిలో చేయడం, అధికారం అడ్డుపెట్టుకుని అడ్డదారుల్లో నడవడంతో చివరికి దేశం విడిచి పారిపోయే పరిస్థితి, ప్రాణసంకటంతో బతికే పరిస్థితి తెచ్చుకోవడం జరుగుతున్నది. ఇకనైనా పాలకుల స్వభావం మారాలి. ప్రజలకు పారదర్శకంగా పరిపాలన అందించాలి. లేకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది. ప్రపంచ సర్వే సంస్థలు వెలువరించిన నివేదికలు ప్రకారం ముఖ్యంగా అవినీతిలో శ్రీలంక 121వ స్థానంలో, బంగ్లాదేశ్ 151వ స్థానంలో, నేపాల్ 107వ స్థానంలో, ఇక భారతదేశం 96వ స్థానంలో ఉంది. అనగా ఈ దేశాల్లో అవినీతి, బంధుప్రీతి ఎంతగా విస్తరించి ఉందో తేటతెల్లం అవుతున్నది. 'మానవసేవే- మాధవసేవ' అని, 'ప్రజాసేవే -పరమావధి' అని నమ్మబలుకుతూ, ప్రమాణంచేసే సమయంలో ఆయాదేశాల రాజ్యాంగ ప్రకారం, వారి ఇష్టదైవాన్ని ప్రార్థిస్తూ, ప్రమాణం చేసిన పాలకులు నిజ జీవితంలో ముఖ్యంగా అధికారం చేపట్టిన తరువాత విచ్చలవిడిగా అవినీతి, బంధుప్రీతితో వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని లూటీ చేయడంతో, మోసపోయిన ప్రజలు పోరుబాట పడుతున్నారు. తిరుగుబాటు బావుటా ఎగుర వేస్తున్నారు. ఇక అన్ని దేశాల పాలకులు కళ్ళు తెరవాలి. తమ పాలనను సమీక్షించుకోవాలి. పారదర్శకంగా పరిపాలన అందించాలి. ప్రజల మన్ననలు పొందాలి.

భారతదేశంలో కూడా ఇటీవల కాలంలో రాజకీయ అవినీతి, బంధుప్రీతి పెచ్చుమీరుతున్నది. ప్రశ్నించే గొంతులను అణగదొక్కాలని చూడటం జరుగుతుంది. ఇది ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛను అడ్డుకోరాదు. ప్రజల అవసరాలు పాలకులు తీర్చాలి. గత ప్రభుత్వాలు ఎంతమేరకు నిధులు నిల్వలు ఉంచారో తెలిసే కదా! ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. ప్రజలకు, యువతకు అనేక వాగ్దానాలు ఇచ్చి, ఓట్లు సీట్ల దండుకుని, తీరా అధికారం చేపట్టిన తరువాత వాగ్దానాలు నెరవేర్చకపోతే ప్రజలకు, యువతకు ఆగ్రహం రాక ఏమవుతుంది! ఎల్లకాలం ప్రజలు, యువత అమాయకులు కాదు అని ఇకనైనా గ్రహించండి, మారండి. ముఖ్యంగా అవినీతి, బంధుప్రీతి వదులుకోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజాధనాన్ని వేతనాలుగా తీసుకుంటూ, కనీసం శాసనసభ సమావేశాలకు, శాసనమండలి సమావేశాలకు, పార్లమెంటు సమావేశాలకు రాకుండా వేతనాలు తీసుకోవడం మంచిది కాదు. భవిష్యత్‌లో జవాబు చెప్పవలసిన పరిస్థితి ఉంటుంది. నియోజకవర్గం ప్రజల అవసరాలు ఎలా తీరుస్తారు! మీ ప్రాంతాల ప్రజల సమస్యలు ఎలా పరిష్కరించబడతాయి. ఇకనైనా ఆలోచన చేయాలి. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు ప్రజల మనిషిగా ఉండాలి. సొంత వ్యాపారాలు పెంచుకోవడం, సొంత సంపద పెంచుకోవడం కోసం రాజకీయ అవతారాలు ఎత్తడం సరికాదు. ఏదో ఒక సమయంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది అని మన ఇరుగు పొరుగు దేశాల పరిస్థితులు బట్టి తెలుస్తోంది. మన దేశంలో కూడా ముఖ్యంగా రాజకీయ వ్యవస్థ, ప్రజాప్రతినిధుల అవినీతి, బంధుప్రీతి తారస్థాయికి చేరుకుంటున్నది. ఇకనైనా చిత్తశుద్ధితో పనిచేయండి. పారదర్శక పాలన అందించాలి. భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి. రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్యం సమరయోధుల ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చండి. దేశంలో ఉన్న అవినీతిపై ఉక్కుపాదం మోపాలి. నిరక్షరాస్యత, అనారోగ్యం, పేదరికం కూకటివేళ్లతో పెకలించాలి. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటుచేసిన స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలను రాజ్యాంగబద్ధంగా పనిచేసే విధంగా ప్రోత్సహించాలి. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, సంస్థలు అవినీతి, బంధుప్రీతి రహితంగా విధులు నిర్వహించాలి. లేకపోతే భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది అని గ్రహించాలి. ప్రజలందరికీ కనీసం కూడు, గూడు, గుడ్డ అందించే పని పాలకులు చేపట్టాలి. విద్య, వైద్య రంగాలు ప్రభుత్వ ఆధీనంలో నిర్వహించాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేయాలి.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి. బడ్జెట్‌లో అధిక నిధులు సమకూర్చాలి. అధిక ధరలు, ప్రైవేటీకరణకు ముకుతాడు వేయాలి. సంక్షేమ పథకాలు, ఉచిత పథకాలతో సుస్థిర అభివృద్ధి అసాధ్యం అనే వాస్తవాన్ని పాలకులు గ్రహించాలి. వికసిత భారత్‌గా దేశం భవిష్యత్తులో మారాలి అంటే ముఖ్యంగా పాలకులు పారదర్శకంగా పరిపాలన అందించడంతో మాత్రమే సాధ్యం. ప్రజలకు ముఖ్యంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ద్వారా తలసరి ఆదాయం పెరుగుతుంది. జీవన ప్రమాణాలు కలిగి ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలు సరసన మన భారత్ చేరుతుంది. అవినీతి, బంధుప్రీతి రహిత దేశంగా, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా పాలకులు మన దేశాన్ని తీర్చిదిద్దుతారు అని ఆశిద్దాం. ఇరుగు పొరుగు దేశాల్లో జరుగుతున్న పరిణామాలు అన్ని దేశాలకు కనువిప్పు కావాలి.

# ఇక్కడ తవ్వేకొద్దీ బంగారమే.. ఇండియాలోని టాప్ బంగారు గనులు!



ప్రపంచంలోనే అత్యంత విలువైన లోహాల్లో బంగారం కూడా ఒకటి. మరి అలాంటి బంగారం ఎక్కడ దొరుకుతుందో తెలుసా? కెజియఫ్ సినిమాలో మాదిరిగా రియల్ బంగారపు గనులు మనదేశంలో చాలా చోట్ల ఉన్నాయి. అవి ఎక్కడెక్కడ ఉన్నాయి. వాటి వివరాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రపంచ వ్యాప్తంగా బంగారాన్ని తవ్వి తీసే దేశాల్లో భారతదేశం కూడా ఒకటి. మార్చి 31, 2025 నాటికి, భారతదేశం యొక్క మొత్తం బంగారు నిల్వలు సుమారు 879.58 మెట్రిక్ టన్నులు. అందులో చాలా భాగం కర్ణాటక నుంచే వస్తుంది. మనదేశంలో ముఖ్యంగా ఐదు బంగారు గనులు ఉన్నాయి. అవేంటంటే..కర్ణాటకలోని రాయచూర్ జిల్లాలో ఉన్న హట్టి గోల్డ్ మైన్.. ప్రస్తుతం యాక్టివ్ గా ఉన్న బంగారు గని. దీన్ని కర్ణాటక ప్రభుత్వ సంస్థ అయిన హట్టి గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కంపెనీ నిర్వహిస్తుంది. దేశం మొత్తం మీద ఉత్పత్తి అయ్యే బంగారంలో ఈ గని వాటా చాలా ఎక్కువ. ఏటా దాదాపు 1.8 టన్నుల బంగారం ఈ గని నుంచి ఉత్పత్తి అవుతుంది. ఈ గోల్డ్ మైన్ 2,000 సంవత్సరాలకు పైగా పురాతనమైనది.

రెండోది కోలార్ గోల్డ్ ఫీల్డ్స్(కెజియఫ్). ఇది ఒకప్పుడు భారతదేశంలోనే అతిపెద్ద బంగారు గని. కానీ ఆర్థిక నష్టాల కారణంగా 2001 లో మైనింగ్ ను ఆపేశారు. ఇది ఒకప్పుడు ప్రపంచంలో రెండవ లోతైన బంగారు గని. 1880 ల్లో బ్రిటిష్ వాళ్లు ఈ గని నుండి సుమారు 800 టన్నుల బంగారం ఉత్పత్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో ఉన్న రామగిరిలో కూడా బంగారు గనులు ఉండేవి. దీనిని గతంలో విస్తృతంగా తవ్వేవారు. ఇప్పుడు ప్రొడక్షన్ తగ్గినప్పటికీ ఇక్కడ భూమి లోపల బంగారు నిక్షేపాలు ఇప్పటికీ ఉన్నాయని రిపోర్ట్స్ చెప్తున్నాయి.

హెగ్గదేవనకోటె గోల్డ్ ఫీల్డ్స్

ఇది కర్ణాటకలోని మైసూర్ సమీపంలో ఉన్న ఒక చిన్న బంగారు గనుల ప్రాంతం. ప్రస్తుతం ఇక్కడ ఎటువంటి మైనింగ్ కార్యకలాపాలు లేవు. భవిష్యత్తులో మైనింగ్ మొదలుపెట్టే అవకాశం ఉంది. దీనికై అధికారులు సర్వే చేస్తున్నారు.

ఈ గనులు ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలో ఉన్నాయి. ఇది రామగిరి బంగారు గనులతో కనెక్ట్ అయ్యి ఉన్న ఒక చిన్న మైనింగ్ ప్రాంతం. అయితే, ప్రస్తుతం ఇక్కడ మైనింగ్ యాక్టివిటీస్ జరగడం లేదు.

# వ్యాపారం

## దేశానికి ముప్పుగా మారిన డిజిటల్ అరెస్ట్ స్కామ్..! అరికట్టేందుకు ప్రభుత్వం ఏం చేస్తోందంటే..?



డిజిటల్ అరెస్ట్ స్కామ్ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇన్కమ్ ట్యాక్స్ అధికారులుగా నటిస్తూ సైబర్ నేరస్తులు కోట్ల రూపాయలు దోచుకుంటున్నారు. బ్యాంకు ఉద్యోగులు కూడా ఈ మోసం లో పాలుపంచుకుంటున్నారు. %-దీ×%, ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నాయి. అయినప్పటికీ, జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. %ఙఙస్తుఖ్రీ ఖఠీశీఙ ఎౖఎ%: దేశానికి ముప్పుగా మారిన డిజిటల్ అరెస్ట్ స్కామ్..! అరికట్టేందుకు ప్రభుత్వం ఏం %ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్ట్ అనే మాట ఎక్కువగా వినిపిస్తోంది. అమాయకుల డబ్బులు దోచేందుకు అనేక దొంగ మార్గాలు వెతికిన సైబర్ నేరగాళ్లు బాగా చదువుకున్నవాళ్లని, భారీగా ఆస్తులు కలిగిన వారిని, ప్రభుత్వ ఉద్యోగులను కూడా వదలకుండా లూటీ చేయడానికి డిజిటల్ అరెస్ట్ అనే కొత్త రకం స్కామ్‌ని కనిపెట్టారు. బ్యాంకర్లు, ప్రభుత్వం, ఆర్బీఐ ఎన్ని రకాల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా.. ఈ డిజిటల్ అరెస్ట్ మోసాలు ఆగడం లేదు.ఇటీవలె డిజిటల్ అరెస్ట్ స్కామ్ బారిన పడి గురుగ్రామ్‌కు చెందిన ఓ మహిళ ఏకంగా రూ.5.85 కోట్లు కోల్పోయింది. సైబర్ నేరగాళ్లు ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్లుగా నటిస్తూ, ఆమెకు వీడియో కాల్ చేసి ట్రాప్ చేసి, నకిలీ ఐడీలను చూపించి, డిజిటల్ అరెస్ట్ చేశారు. ఆమె కొడుకుకు హాని కలిగిస్తామని బెదిరించడంతో ఆమె తొలుత రూ.2.8 కోట్లు, తర్వాత రూ.3 కోట్లు నేరగాళ్ల ఖాతాకు బదిలీ చేసింది. కొన్ని సందర్భాల్లో బ్యాంకు ఉద్యోగులు కూడా ఈ మోసంలో భాగం అవుతున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న "డిజిటల్ అరెస్ట్" స్కామ్‌కు సహాయం చేసినందుకు బెంగళూరుకు చెందిన 32 ఏళ్ల బ్యాంకు ఉద్యోగి ప్రతాప్ కేసరి ప్రధాన్‌ను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. %ఙాఖ% స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో కస్టమర్ రిలేషన్స్ ఆఫీసర్‌గా, అతను వాట్సాప్ ద్వారా వివరాలను పంచుకుంటూ మోసగాళ్ల కోసం ఖాతాలను తెరిచి నిర్వహించేవాడని ఆరోపణలు ఉన్నాయి. భారతదేశం అంతటా ఏడు కేసులతో ముడిపడి ఉన్న ఈ వ్యక్తి, జూలైలో హైదరాబాద్‌కు చెందిన 60 ఏళ్ల మహిళను పోలీసులు, %=దీ×% అధికారులుగా నటిస్తూ స్కామర్లు ఆరు గంటల వీడియో కాల్‌లో ఆమెను బెదిరించి నకిలీ పత్రాలను ఉపయోగించిన తర్వాత రూ.10 లక్షలకు పైగా మోసం చేయడంతో అతని వ్యవహారం బయటపడింది.హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఇటీవల రాష్ట్రాలలోని సీనియర్ పోలీసు అధికారులతో సమావేశమై, డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ను జాతీయ ముప్పుగా పేర్కొంది. 2024 చివరలో ఇటువంటి మోసాలు, విస్తృత సైబర్ మోసాలను దర్యాప్తు చేయడానికి ఒక ఉన్నత స్థాయి కమిటీని కూడా ఏర్పాటు చేశారు. దాని %×4జ% యూనిట్ ద్వారా, మంత్రిత్వ శాఖ ఇప్పటికే మోసగాళ్లతో ముడిపడి ఉన్న వేలాది వాట్సాప్ ఖాతాలను బ్లాక్ చేసింది. ఈ నేరాలలో ఉపయోగించే సిమ్ కార్డులు, పరికరాలు, %ఒఱీశ్రా% సేవలను నిలిపివేయడానికి టెలికాం ప్రొవైడర్లతో కలిసి పనిచేస్తోంది. జనవరి 27, 2025న బ్యాంకు చీఫ్‌లతో జరిగిన సమావేశంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా, పెరుగుతున్న డిజిటల్ మోసాల గురించి హెచ్చరించారు.

## ఆసియా కప్ ఫైనల్ రేసులో భారత్.. గెలిస్తే వచ్చే ప్రైజ్ మనీ ఎన్ని కోట్లో తెలుసా?



ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న అబుదాబిలో ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరిగిన మ్యాచ్‌తో ప్రారంభమైంది. ఈ ఎడిషన్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది, ఇందులో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, యూఏఈ, హాంకాంగ్ దేశాలు పాల్గొంటున్నాయి. ట్రోఫీ కోసం పోరాటం ఉత్కంఠభరితంగా ఉండగా, ప్రైజ్ మనీ గురించి కూడా అభిమానులు అంతే ఆసక్తిగా ఉన్నారు. %రాంఖ జజజు% 2025: ఆసియా కప్ ఫైన ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9న అబుదాబిలో ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్ మధ్య జరిగిన మ్యాచ్‌తో ప్రారంభమైంది. ఈ ఎడిషన్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతోంది. ఇందులో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, ఒమన్, యూఏఈ, హాంకాంగ్ దేశాలు పాల్గొంటున్నాయి. ట్రోఫీ కోసం పోరాటం ఉత్కంఠభరితంగా ఉండగా, ప్రైజ్ మనీ గురించి కూడా అభిమానులు అంతే ఆసక్తిగా ఉన్నారు.

విజేతకు రూ. 2.60 కోట్లు

నివేదికల ప్రకారం.. ఈసారి విజేత జట్టు రూ.2.60 కోట్లు ప్రైజ్ మనీగా గెలుచుకుంటుంది, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ.1.30 కోట్లు లభిస్తాయి. ఐతే, ఏసియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఇంకా ఈ లెక్కలను అధికారికంగా ధృవీకరించలేదు. కానీ, గత ఎడిషన్ కంటే ప్రైజ్ మనీ భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. గత ఏడాది (2024)లో విజేత జట్టుకు రూ. 1.5 కోట్లు లభించగా, రన్నరప్‌గా నిలిచిన జట్టుకు రూ. 82 లక్షలు దక్కాయి.

భారత్ అద్భుతమైన ఆరంభం

భారత జట్టు సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి తమ ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో కూడా 7 వికెట్ల తేడాతో సులభంగా గెలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్స్, ఇప్పటికే ఎనిమిది సార్లు ఆసియా కప్‌ను గెలిచిన భారత జట్టు మరోసారి బలమైన పోటీదారుగా కనిపిస్తోంది.

తదుపరి ఏమిటి?

భారత్ తమ చివరి గ్రూప్ మ్యాచ్‌ను దుబాయ్‌లోని షేక్ జాయెద్ స్టేడియంలో ఒమన్‌తో ఆడనుంది. వరుసగా రెండు విజయాలతో, సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలలో చాలా సమతుల్యంగా, సమతుల్యంగా కనిపిస్తోంది. ఈసారి కూడా టైటిల్ గెలుచుకుని, తమ ఛాంపియన్ షిప్‌ను నిలబెట్టుకుంటారని అభిమానులు ఆశిస్తున్నారు.

# క్రీడలు

## హ్యాండ్‌షేక్ వివాదంపై బీసీసీఐ సంచలనం.. రూల్స్ బుక్ తీసి మరీ పాకిస్తాన్‌కు దిమ్మతిరిగే కౌంటర్!



ఆసియా కప్ 2025లో ఒక పెద్ద వివాదం చెలరేగింది. భారత్ మరియు పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత టీమ్ ఇండియా ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. దీనితో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు దీనిని నిబంధనల ఉల్లంఘనగా పేర్కొంది. ఈ విషయంలో ఇప్పుడు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నుండి ఒక పెద్ద అధికారి ప్రకటన వెలువడింది.:ఆసియా కప్ 2025లో ఒక పెద్ద వివాదం చెలరేగింది. భారత్-పాకిస్తాన్ మ్యాచ్ తర్వాత, భారత క్రికెటర్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. దీనిని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) నిబంధనల ఉల్లంఘనగా పేర్కొంది. పీసీబీ ఈ విషయాన్ని ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)కి ఫిర్యాదు చేసింది. అయితే, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) నుండి ఒక పెద్ద అధికారి ప్రకటన వెలువడింది. దాని ప్రకారం క్రికెట్‌లో మ్యాచ్ తర్వాత చేతులు కలపడం అనేది ఒక నిబంధన కాదని, ఇది కేవలం రెండు జట్ల మధ్య మంచి సంభాషణ కోసం మాత్రమే అని బీసీసీఐ పేర్కొంది. భారత ఆటగాళ్లు కరచాలనం చేయకపోవడం పీసీబీకి ఎంత ఇబ్బంది కలిగించిందంటే, అది ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)లో దీనిపై ఫిర్యాదు చేసింది. అయితే, బీసీసీఐ అధికారులు తమ ప్రకటనతో భారత ఆటగాళ్లు ఏ తప్పూ చేయలేదని స్పష్టం చేశారు.పీటీఐతో మాట్లాడిన ఒక బీసీసీఐ అధికారి.. "మీరు రూల్ బుక్ చదివితే, అందులో ప్రత్యర్థి జట్టుతో కరచాలనం చేయాలనే నిబంధన ఏమీ లేదు. ఇది కేవలం ప్రపంచవ్యాప్తంగా అనుసరించే ఒక సంప్రదాయం మాత్రమే, కానీ ఇది ఒక నియమం కాదు" అని అన్నారు. బీసీసీఐ అధికారి ఇంకా మాట్లాడుతూ.. "ఇది ఒక నియమం కానప్పుడు, భారత క్రికెట్ జట్టు ప్రత్యర్థి జట్టుతో చేతులు కలపాలని నిబంధన బలవంతం చేయకూడదు. ముఖ్యంగా, ఆ దేశంతో మీకు మంచి సంబంధాలు లేనప్పుడు" అని చెప్పారు.మ్యాచ్ తర్వాత ఆటగాళ్లను బలవంతంగా చేతులు కలపమని చెప్పే నిబంధన ఏదీ లేదని బీసీసీఐ అధికారి అన్నారు. అంతేకాకుండా, భారత్ మరియు పాకిస్తాన్ మధ్య రాజకీయ ఉద్రిక్తతలు ఉన్నందున, భారత జట్టు ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో చేతులు కలపడం సరికాదని బీసీసీఐ స్పష్టం చేసింది.

# రైతులు, హార్వెస్టర్లు నడిపేవాళ్లు జర జాగ్రత్త !!



అంతటా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యాసంగిలో సాగుచేసిన వరి చేతికి రావడంతో రైతులు పంట కోతలు మొదలు పెట్టారు.ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. కోతలు గంటల్లోనే పూర్తవుతున్నాయి. రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. పంట కోసే సమయంలో రైతులు, యజమానులు అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. యంత్రాల ద్వారా పని సులవుగా పూర్తవుతున్నా, పనులు చేసే సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాలు స్తంభవించే అవకాశాలు ఉన్నాయి. పంట కోసే సమయంలో పొలాల్లో విద్యుత్ లైన్లు ఉంటాయి. హార్వెస్టర్లకు ఆ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలా ఉన్నాయి. ట్రాక్టర్లలో ధాన్యం తీసుకెళ్లే సమయంలో, గడ్డి కట్టలు తరలించేటప్పుడు విద్యుత్ తీగలు తగిలేఅవకాశం ఉంది. అజాగ్రత్తగా ఉంటే వాహనాలతో పాటు ప్రాణాలకు ప్రమాదం తప్పదని అధికారులు సూచిస్తున్నారు.

**యజమానులు, డ్రైవర్లు జర భద్రం..**

యజమానులు హార్వెస్టర్ నడిపే డ్రైవర్, సహాయకుడిపై మొత్తం భారం వేసే ఉండవద్దు.

కోతకు పొలంలోకి వెళ్లేటప్పుడు ఇరువైపులా దారి సక్రమంగా ఉందా లేదా అనేది చూసుకోవాలి.

పొలాల్లో చేతికందే ఎత్తులో చాలాచోట్ల విద్యుత్ తీగలు ఉంటాయి.ముందుగానే గమనించి జాగ్రత్తలు పాటించాలి.

విద్యుత్ స్తంభాలకు దూరం నుంచి హార్వెస్టర్‌ను నడపాలి

పొలంలో విద్యుత్ తీగలు ఉంటే ముందుగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి కోత పూర్తయ్యే వరకు సరఫరా నిలిపి వేయించాలి.

**రైతులు జాగ్రత్తలు పాటించాలి..**

ప్రమాదాలు జరగకుండా వరికోత మిషన్‌కు దాదాపు మీటరు దూరంగా ఉండి వరి దుబ్బులను మిషన్‌లో వేయాలి.

వరి కోత మిషన్ నడుస్తున్నప్పుడు దూరంగా ఉండాలి. దాని నుంచి గడ్డి వేగంతో వస్తుంది. వరికోత మిషన్ ఎత్తులో ఉండడం ద్వారా దాని చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలు చూడడం కష్టంగా ఉంటుంది. హార్వెస్టర్ నడిచే పరిసర ప్రాంతాలకు దూరంగా ఉండడం ఉత్తమం, ప్రమాదాలకు గురి కాకుండా ఉంటుంది.

**విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలి..**

వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. హార్వెస్టర్ యజమానులు చాలా జాగ్రత్తలు పాటించాలి. పొలంలో కోతల సమయంలో విద్యుత్ వైర్లతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. హార్వెస్టర్ ఎత్తుగా ఉండడంతో వరికోసే సమయంలో విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. ట్రాక్టరులో ధాన్యం, వరి మోపులు తీసుకెళ్లేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉంది. పంట పొలల్లో పని చేస్తున్నప్పుడు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. సమాచారం అందిస్తే వెంటనే విద్యుత్ సరఫరాను నిలిపివేస్తాం. ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు పాటించాలి.

**రైతులు అప్రమత్తంగా ఉండాలి..**

కూలీల కొరతతో రైతులు యంత్రాల వైపు మొగ్గు చూపుతున్నారు. హార్వెస్టర్లతో నూర్పిళ్లు వేగంగా పూర్తవుతున్నాయి. యంత్రాలతో సమయం ఆదా అవుతున్నది. కానీ, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదాలకు చోటు ఇచ్చిన వాళ్లు అవుతారు.

కొన్నిచోట్ల భూమి తడిగా ఉండడంతో పొలం కోసే సమయంలో వరి కోత యంత్రాలు దిగబడే అవకాశం ఉంటుంది. కాబట్టి జాగ్రత్తలు పాటించాలి. చేతులతో వరి దుబ్బులు వేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. రైతులు, హార్వెస్టర్ యజమానులు, డ్రైవర్లు ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలి.

# వేసవి అల్లం సాగుకు సమయమిదే.!



వాణిజ్య సరళిలో సాగు చేస్తున్న పంటలకు ప్రస్తుతం మంచి ఆదరణ లభిస్తోంది. ప్రధానంగా సుగంధ ద్రవ్య పంటైన అల్లం సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందుతున్నారు. కొందరు రైతులు కాలానుగుణంగా మంచి విత్తనాలు ఎంచుకొని లాభాలు పొందుతుంటే.. మరికొందరు రైతులు మాత్రం అంతగా రాణించలేకపోతున్నారు.అల్లం పంటను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్రతో పాటు మరికొన్ని రాష్ట్రాల్లో అధికంగా సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వేసవి పంటగా సాగు చేయాలనుకుంటున్న రైతులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం.

నీటి వనరులు పుష్కలంగా ఉన్న రైతులు కాలంతో సంబంధం లేకుండా ఈ అల్లం సాగు చేయవచ్చు. వేడి, తేమతో కూడిన వాతావరణంలో అల్లం బాగా పెరుగుతుంది. ఈ సాగుకు 19-28డిగ్రీల ఉష్ణోగ్రత, ఎర్ర గరప నేలలు, రేగడి నేలలు అనుకూలంగా ఉంటాయి. బంకమట్టి నేలలో సాగు చేస్తే తెగుళ్ల సమస్య ఎదుర్కోవాల్సి ఉంటుంది.

అల్లాన్ని ఏప్రిల్ 2 వ వారం నుంచి మే నెల చివరి వరకూ విత్తుకోవచ్చు. ఈ దుంపలను విత్తుకోవడానికి ముందు నేల తడిగా ఉండేలా చూడాలి.. విత్తుకోవడం ఆలస్యమైతే దుంప కుళ్లు తెగులు ఆశించే ప్రమాదముంది. దాదాపు ఎకరా భూమిలో క్వింటా వరకు విత్తనం అవసరం పడుతుంది. మెట్ట ప్రాంతాల్లో దాదాపు 700 కిలోల వరకు సరిపోతుంది. అది కూడా విత్తుకునే దూరాన్ని బట్టి, విత్తన మోతాదు ఆధారపడి ఉంటుంది. మీరు ఉపయోగించే విత్తన దుంప కూడా ఎలాంటి తెగులు లేకుండా ఉండేటట్లు చూడాలి.

ప్రధాన క్షేత్రంలో నాటుకునే ప్రతీ దుంప మొలక వచ్చి ఉండాలి. అది కూడా వరుసల మధ్య 1.5 ఫీట్ల దూరంతో నాటుకోవాలి. మొక్కల మధ్య కాస్త తక్కువ తేడాతో నాటుకుంటే ఎక్కువ దిగుబడి రావడానికి ఆస్కారముంటుంది. ముఖ్యంగా దుంపలు నాటుకునేప్పుడు మొలకెత్తిన భాగంపైకి ఉండేలా చూడటం అవసరం. విత్తన శుద్ధి చేసుకుని దుంపలు విత్తుకుంటే.. వచ్చే తెగుళ్లు, చీడలను కొంత వరకు అరికట్టవచ్చు.

# కూనారం వరి సాగు మెళకువలు

ఎం.టీ.యు 1010ని తల్లిగా ఉపయోగించి రూపొందించిన స్వల్పకాలిక సన్న గింజ రకం కూనారం రైస్ 1 రకం తెలంగాణాలో అధిక ప్రాచుర్యం పొందుతున్న సందర్భంలో చాలా మంది రైతులు దీని సాగు గురించిన సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ప్రకారం ఈ రకం ఎం.టీ.యు 1010 మరియు జె.జి.యల్ 11470ని సంకరణం చేయగా వెలువడినది. ఇది వర్షాకాలం లో దాదాపు 120-125 రోజుల పంటకాలమును కలిగి ఉంటుంది. అదే యాసంగిలో అయితే 130 రోజులు ఉంటుంది. ఇది ఎకరాకు 26-32 క్వింటాళ్ల ఇస్తుంది. ఇంకా అధిక దిగుబడి సాధించడానికి ఈ కింది యాజమాన్య పద్ధతులు తప్పక పాటించాలి.

ఎకరాకు 20 కిలోల విత్తనం అవసరమవును.3 గ్రాములు ఒక కిలోకి చొప్పున కార్బెన్డిజిమ్ తో పొడి విత్తన శుద్ధి లేదా 1 గ్రాము లీటరు నీటికి కలుపుకుని అందులో 24 గంటలపాటు మండే కట్టుట వలన తడి విత్తన శుద్ధి అవలంబించవచ్చు. ఒక ఎకరాకు 5 సెంట్ల నారుమడి అవసరమవును అందులో 5 కిలోల యూరియా, 2 కిలోల మ్యురేట్ అఫ్ పోటాష్ తో పాటు 6 కిలోల భాస్వరం వేసుకోవాలి.యాసంగిలో మాత్రం భాస్వరం రెట్టింపు మోతాదులో వేసుకోవలెను. మోగి పురుగు నివారణకు గాను నరు పీకే 7 రోజుల ముందు ఎకరా నారుమడికి 800 గ్రాముల కార్బొఫురన్ 3జి గుళికలు వెదజల్లి నీరు పెట్టుకోవాలి. నారు 28 రోజులు మించకుండా నాటు వేసుకోవాలి.వయసు మించిన దిగుబడుల పైన దుష్ప్రభావం పడే అవకాశం అధికం. మొత్తం భాస్వరం ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. అలాగే నత్రజని మాత్రం మొత్తం మూడు దఫాలుగా 15 రోజుల విరామంతో చిరుపొట్ట దశకు మునుపే వేసుకోవాలి. పోటాష్ 75% ఆఖరి దుక్కిలో మరో 25% అనుకురా దశలో వేసినట్లయితే గింజ బాగా గట్టిపడి మంచి నాణ్యత గల పంట చేతికి వస్తుంది. యాసంగిలో జింక్ లోపలక్షణాలు అధికంగా కన్పిస్తాయి.దీనికి గాను 20-25కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలి, పంట వేసిన తరువాత కనిపించినట్లైతే 2గ్రాముల జింక్ సల్ఫేట్ పంటపైన పిచికారీ చేసుకోవాలి. కలుపు నివారణకు ప్రితిలాక్లోర్ లేదా ప్రేతిలాక్లోర్‌ంబెన్ సులీఫురం ఈథైల్ 4కిలోల గుళికలు 20కిలోల ఇసుకతో కలిపి చల్లుకోవాలి. నాటిన 20 రోజులలోపు గడ్డి లేదా వెడల్పాకు కలుపు కోసం బిస్ పైరీబాక్ సోడియంను 100మిల్లీ లీటర్లు 200 లీటర్ల నీటికి కలిపి ఎకరాకు పిచికారీ చేసుకోవాలి. మోగి పురుగు ఉధృతి గమనించిన కార్టోప్ హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు ఇసుకతో కలిపి పొలంలో చల్లుకోవాలి అదే చిరుపొట్ట దశలో మాత్రం క్లోరంత్రానిలిప్రోల్ 60 మిల్లి లీటర్లు పిచికారీ చేసుకోవాలి. సుడి దోమ చిరుపొట్ట నుండి పూత దశ వరకు ఆశిస్తుంది. నివారణకు గాను బుప్రోఫెజిన్ 1. మిల్లి లీటర్లు లేదా పైమిట్రోజెన్ 0.5 గ్రాములు మొక్క మొదలు దగ్గర పడేలా వేసుకోవాలి. బాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు అంకుర దశలో కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములుం ప్లాంటమైసిన్ 0.3 గ్రాములు కలిపి పిచికారీ చేసుకోవాలి.పూత దశలో మాత్రం కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు మాత్రమే పిచికారీ చేసుకోవాలి. పాము పొడ తెగులు ఆశించినపుడు వాల్లిదమైసిన్ 2 గ్రాములు లేదా హెక్సకోనజోల్ 2 గ్రాములు పిచికారీ చేసుకోవాలి.



# మొక్కల ఎదుగుదలలో సల్ఫర్ ప్రాముఖ్యత.!



1. సిస్టీన్, సిస్టయిన్,మెథియోనిన్ అమైనో ఆమ్లాలు, సల్ఫర్ కలిగిన ప్రోటీన్ సంశ్లేషణ కోసం ఇది అవసరం.
2. ఇది అవిసె, సోయాబీన్, వేరుశెనగ మొదలైన పంటలలో నూనె శాతాన్ని పెంచుతుంది.
3. చిక్కుళ్లలో స్థిరీకరణకు ఉపయోగపడే నైట్రోజినేస్ ఎంజైమ్ వ్యవస్థలో భాగం.
4. ఇది థయామిన్ మరియు బయోటిన్ వంటి విటమిన్లు, కో-ఎంజైమ్‌లు మరియు గ్లూటాతియోన్, ఎసిటైల్ కోయెంజ్ (కొవ్వు ఆమ్ల సంశ్లేషణకు పూర్వగామి), ఫెర్డాక్సిన్ వంటి పిగ్మెంట్ల తయారీకి తోడ్పడుతుంది. ఇవి మనకు విటమిన్ ఏ ను అందిస్తాయి.
5. ఇది ఉల్లి, ఆవాలు, క్యాబేజీ మరియు క్యాలీఫ్లవర్ వంటి పంటలలో పాలీసల్ఫైడ్‌ల రూపంలో ఉంటుంది.
6. ఇది పాపైనేస్ మరియు పపైన్ యొక్క సంశ్లేషణ వంటి కొన్ని ప్రొటీయోలైటిక్ ఎంజైమ్‌లను సక్రియం చేస్తుంది.
7. డైసల్ఫైడ్ లింకేజీలు ప్రొటీన్ల నిర్మాణంతో సంబంధం కలిగి ఉంటాయి.
8. మొక్కలలో సల్ఫైడ్రైల్ సమూహాలు ఏర్పరిచి శీతాకాలంలో పెరిగిన చలికి నిరోధకతకు ఇస్తుంది.

**మొక్కలలో సల్ఫర్ లోపం యొక్క లక్షణాలు:**

మొక్కలలో సల్ఫర్ 0.1 నుండి 0.4% మధ్య ఉంటుంది. భారతదేశంలో క్షేత్ర స్థాయిలో సల్ఫర్ లోపాల సంభవం ప్రకారం, మరియు తరువాత ఇది నాల్గవ ప్రధాన పోషకంగా వర్ణించబడింది. సల్ఫర్ లోపంతో బాధపడే మొక్కలు మాంసకృత్తులలో నైట్రేట్ మరియు అమైడ్ యొక్క రూపాలలో నాన్-ప్రోటీన్ నైట్రోజన్‌ను పేరుకుపోతాయి. వీటితో మనకు ఎలాంటి ఉపయోగం ఉండదు.

మొక్కలలో నిష్పత్తి 9 నుండి 12 మధ్య సల్ఫర్ స్థిరంగా ఉంటుంది, లోపం లేత ఆకులపై వ్యక్తమవుతుంది.

1. ఆకులలో ఆకుపచ్చ రంగు క్షీణించడం తర్వాత పసుపు భారడం జరుగుతుంది.
2. కాండం పెరుగుదల పరిమితం అవుతుంది.
3. ప్రోటీన్లు మరియు నూనెల సంశ్లేషణ తగ్గవచ్చు.
4. బ్రాసికాలో తక్కువ ఆకులు ఉంది, అవి వంకరగా ఉండటం వలన గుబురుగా కంపించును.
5. పాత ఆకులు ఈనెల మధ్య ప్రదేశాలలో బుడిపెలు ఏర్పడును.
6. పాత ఆకులు నారింజ లేదా ఎర్రటి రంగులకు మారును లేదా ముందుగానే రాలిపోవచ్చు.
7. కాండం మరియు ఆకు ఈనెలు పెళుసుగా మారవచ్చులేదా ఆకులు రాలిపోవచ్చు.

**సల్ఫర్ నిర్వహణ లేదా లోపం కోసం సవరణ చర్యలు:**

క్షార సల్ఫర్ లేదా జిప్సం ముఖ్యంగా నల్ల చౌడు నేలలపై వేసుకోవాలి.సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (12-14%),మెగ్నీషియం సల్ఫేట్ (30 % ), అమ్మోనియం సల్ఫేట్ (24.2% ) వంటి సల్ఫర్‌ను కలిగిన ఎరువులు ఉపయోగించడం.నిలబడిన పంటపై సల్ఫర్ లోపాలను సరిదిద్దడానికి,ఫెర్రస్ సల్ఫేట్ (32.8% ) మరియు ఫెర్రస్ అమ్మోనియం సల్ఫేట్ (16% ) మొదలైనవి ఆకులను పిచికారీ చేయాలి.